TGTEL/25/A4111

# మంచితనం

జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక




manchithanamjournalist.online

బుధవారం, ఆగస్టు 12 2026, సంపుటి : 03 సంచిక : 25 - పేజీలు - 8 వెల : 5 రూ/..

## మా డిమాండ్లలో
# ఎలాంటి మార్పు లేదు



**న్యూ ఢిల్లీ :** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రతిష్టంభన కొనసాగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. విపక్షాలు తమ డిమాండ్లను మార్చులేదని అన్నారు. విద్యార్థులపై పోలీసుల చర్య, రామ మందిర విరాళాల వ్యవహారం, ప్రభుత్వ క్షమాపణ వంటి మూడు అంశాలపై తమ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు. ఈ అంశాలపై ప్రభుత్వం పార్లమెంట్?లో స్పష్టమైన ప్రకటన చేసే వరకు వాటిని లేవనెత్తుతామని తెలిపారు. పార్లమెంట్ ప్రాంగణంలో మంగళవారం మీడియాతో మాట్లాడిన ఖర్గే ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. "మేం మా లక్ష్యాన్ని మార్చుకోవడం లేదు. మొదటి నుంచే మా వైఖరి ఒకటే. మూడు నిర్దిష్ట అంశాలపై మేం సమాధానం కోరుతున్నాం. మొదటి అంశం విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జి, కాల్పులకు సంబంధించినది. ఈ ఆదేశాలు ఎవరు ఇచ్చారు అవి ఎలా తెలుసుకోవాలన కుంటున్నాం. దీనిపై సభలో సమాధానం కావాలి. లాఠీఛార్జి వల్ల పలువురు విద్యార్థులు అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో పాలయ్యారు. 100 మందికిపైగా స్వల్పంగా గాయపడ్డారు. మరికొందరికి పెల్లెట్ గన్? గాయాలయ్యాయి. ఈ విషయంపై ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరుతున్నాం. ఘటన జరిగి 18 రోజులు గడిచినా పూర్తి స్థాయి సమాధానం ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. వారు కేవలం ఓ చిన్న ప్రకటన చేసి అంశాన్ని ముగించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. విద్యార్థులపై పోలీసుల చర్యతో పాటు రెండోది రామ మందిర విరాళాల చోరీ. ఇక మూడోది, క్షమాపణలు చెప్పాలి. ఈ మూడు డిమాండ్లు మొదటి నుంచే ఉన్నాయి. ఇప్పటికి కొనసాగుతున్నాయి. పరిష్కారం లభించే వరకు వాటిని విపక్షాలు లేవనెత్తుతాయి"అంతకుముందు పార్లమెంట్ ప్రాంగణంలో ఝార్ఖండ్? విద్యార్థుల ఆందోళనపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఝార్ఖండ్‌లో నిరసన చేస్తున్న విద్యార్థులను కలిశారని తెలిపారు. అలాగే ఎన్‌డీఏ ఎంపీలు చేసిన నిరసనపై స్పందిస్తూ, పార్లమెంట్ ప్రాంగణంలో ఇలా చేయడం మొదటిసారి చూస్తున్నానని వ్యాఖ్యానించారు.

## పంజాబ్‌లో 'జాంబీ డ్రగ్' రాజకీయ
# దుమారం



**పంజాబ్:** బీజేపీ రాజ్యసభ ఎంపీ, మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ పంజాబ్‌లో డ్రగ్స్ సంక్షోభాన్ని ప్రస్తావిస్తూ చేసిన పోస్టు పంజాబ్ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ప్రచారంలో ఉన్న వీడియో పంజాబ్‌కు చెందినది కాదంటూ హర్భజన్ సింగ్‌పై ఆప్ విరుచుకుపడుతోంది. ఈ దృశ్యాలు రాజస్థాన్‌కు చెందినవని పోలీసులు ఫ్యాక్ట్ చెక్ చేశారు. ఇదిలా ఉండగా, ఆ వీడియోలో ఇద్దరు వ్యక్తులు రోడ్డుపై వింతగా, కదలిక లేకుండా నిలబడడంతో సోషల్ మీడియాలో ఇది వైరల్?గా మారింది. ఈ క్రమంలోనే స్పందించిన పలువురు నెటిజన్లు వీరిద్దరూ 'జాంబీ డ్రగ్' ప్రభవంతో ఉన్నారని వ్యాఖ్యానించారు. జాంబీ డ్రగ్ విస్తృతంగా ప్రచారం అవుతోంది.

## పత్తి కొనుగోళ్లలో అవకతవకలకు పాల్పడితే
# కఠిన చర్యలు



**హైదరాబాద్, ఆగస్టు 11:** పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఎంఎస్పీ కంటే తక్కువ ధరకు పత్తి అమ్మే పరిస్థితి రాకూడదని పేర్కొన్నారు. 2026-27 సీజన్‌లో 46.33 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నట్లు అంచనా వేశామని తెలిపారు. (మంగళవారం) సీసీఐ అధికారులతో పత్తి కొనుగోళ్లపై మంత్రి తుమ్మల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. 25.85 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తిని అంచనా వేస్తున్నామని చెప్పారు. లాంగ్ స్టేపుల్ కాటన్‌కు రూ.8,667 ఎంఎస్పీ ధర ఉందని అన్నారు. గతేడాదితో పోలిస్తే రూ.557ల ఎంఎస్పీ ధర పెరిగిందని తెలిపారు. సీసీఐ కొనుగోలు కేంద్రాలు 122 నుంచి 131కు పెంచారని వెల్లడించారు. తెలంగాణలో 356 జిన్నింగ్ మిల్లులను నోటిఫై చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. 15 నుంచి 30 రోజుల్లో అన్ని జిల్లాల్లో ఈ మిల్లులను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రైతుల ప్రతినిధులతో జిల్లా మానిటరింగ్ ఏర్పాటు చేయాలని మార్గనిర్దేశం చేశారు.

# హిమాచల్ ప్రదేశ్‌లో బీభత్సం
## భారీ వర్షాలకు 157 మంది మృతి



**సిమ్లా:** హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇప్పటివరకు 157 మంది మృతిచెందగా.. 257 మంది గల్లంతయ్యారు. జూన్ 30 నుంచి ఆగస్టు 9 మధ్య కాలంలో వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి కారణాలతో ఏకంగా 68 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 89 మంది రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాతపడ్డారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు దాదాపు 900 ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు ధ్వంసమయ్యాయి. దీంతో సుమారు రూ.886 కోట్ల నష్టం వాటిల్లిందని రాష్ట్ర అత్యవసర కార్యకలాపాల కేంద్రం వెల్లడించింది.మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫ రాకు తీవ్ర అంతరాయం ఏర్పడి ంది. ముఖ్యంగా కుల్లు, మండి జిల్లాలు అత్యంత తీవ్రంగా ప్రభావితమ య్యాయి. సుమారు 161 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (డీటీఆర్‌లు) వారం రోజులుగా పని చేయడం లేదు. వీటిలో అత్యధికంగా మండిలో 77, సిమ్లాలో 43, కుల్లులో 40 డీటీఆర్‌లు పని చేయకపోవడంతో ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రు. హిమాచల్ ప్రదేశ్‌లో రుతుపవనాల కారణంగా ఏటా కురిసే భారీ వర్షాల మాదిరి గానే ఈ ఏడాదీ వానలు విజృంభిస్తున్నాయి. ముఖ్యంగా కుల్లు అంతటా నదులు, వాగుల్లో నీటిమట్టాలు అకస్మాత్తుగా పెరిగాయి. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు ముంచెత్తడం వంటి భయంకరమైన దృశ్యాలు కనిపిస్తున్నాయి.

## రద్దీకి తగ్గట్లుగా కొత్త కోచ్‌ల కొనుగోలు,
# ఓల్డ్ సిటీ పనుల్లో వేగం

- మెట్రో రివ్యూలో రేవంత్ రెడ్డి ఆదేశం
- మెట్రో రైలుపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- మెట్రో రద్దీకి అనుగుణంగా కొత్త కోచ్‌లు కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశాలు
- డిసెంబర్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ చర్చ



**హైదరాబాద్:** మెట్రోరైలు రెండో దశలో భాగంగా పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ మెట్రో రైల్‌పై ఉన్నతాధికారులతో రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. మెట్రో రైల్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించారు.మెట్రో రైల్‌కు అదనపు బోగీలు : ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు ఏడున్నర కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ కారిడార్?లో మెట్రో పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియను మొదలు పెట్టాలని చెప్పారు. మెట్రో విస్తరణకు కోసం పెండింగ్?లో ఉన్న భూ సేకరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రోజురోజుకు పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రయాణీకుల రద్దీకి తగినట్టుగా మెట్రో రైల్?కు అదనపు బోగీలను జత చేయాలని సూచించారు. మెట్రో రైల్ కోచ్‌లను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గ్లోబల్ సమ్మిట్?పై అధికారులతో చర్చ : మెట్రో రెండో ఫేజ్?లో భాగంగా ఎంజీబీఎస్ నుంచి చంద్రాయణగుట్ట వరకు ఏడున్నర కిలోమీటర్ల కారిడార్ కోసం ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రోను సంప్రదించి సలహాలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. డిసెంబర్?లో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌పై కూడా అధికారులతో రేవంత్ రెడ్డి చర్చించారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ వ్యాపార రంగాల్లో గుర్తింపు పొందిన ప్రముఖులను సమ్మిట్?లో సన్మానించేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు.

## పేద పిల్లల కలలకు చిరునామాగా..
# యంగ్ ఇండియా స్కూల్స్




**హైదరాబాద్, ఆగస్టు 11:** తెలంగాణ యంగ్ ఇండియా ఇంటిగ్రేట్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రతి విద్యార్థికీ ప్రపంచ స్థాయి విద్యను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో ఈ విద్యాలయాలు నిర్మితమవుతున్నాయని సీఎం వెల్లడించారు.సీఎం రేవంత్ రెడ్డి పోస్ట్.భవనాలు నిర్మించడం సులభమే.. కానీ కలలకు పునాదులు వేయాలంటే ప్రభుత్వానికి సంకల్పం ఉండాలి. ఆ సంకల్పంతోనే తెలంగాణలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ వేగంగా రూపుదిద్దుకుంటున్నాయి. ఆర్థిక, సామాజిక అసమానతలకు ముగింపు పలుకుతూ.. కులం, మతం, ప్రాంతం, కుటుంబ నేపథ్యం అనే గీతలను చెరిపేస్తూ.. ప్రతి చిన్నారికి ప్రపంచ స్థాయి విద్యను అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో నిర్మితమవుతున్న ఈ విద్యాలయాలు.. పేద కుటుంబాల పిల్లలను రేపటి శాస్త్రవేత్తలుగా, పరిపాలకులుగా, పారిశ్రామికవేత్తలుగా, నవ భారత నిర్మాతలుగా తీర్చిదిద్దే జ్ఞాన మందిరాలుగా నిలవబోతున్నాయి. పేద పిల్లల కలలకు చిరునామాగా... తెలంగాణ మోడల్‌కు ప్రతీకగా. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తరతరాల భవిష్యత్తును మార్చబోతున్నాయి' అంటూ ఎక్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి పోస్ట్ చేశారు.

## రేవంత్‌రెడ్డి షెల్ కంపెనీల బాగోతాన్ని
# బయట పెడతాం



**హైదరాబాద్, ఆగస్టు 11 :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు () సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ షెల్ కంపెనీల బాగోతాన్ని బయట పెడతామని హెచ్చరించారు. (మంగళవారం) తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. అనుముల కొండల్‌రెడ్డి టెక్స్రాక్ట్ (ువంతీుఖ్) సంస్థకు చైర్మన్‌గా ఉన్నానని ఆయనే చెప్పారని అన్నారు. రేవంత్ బ్రదర్స్ సూటు బూట్లతో కంపె నీలు ఎలా పెట్టారని ప్రశ్నించారు. టెక్స్రాక్ట్ కంపెనీలో ఒక్క ఎంప్లాయీ కూడా లేరని.. లక్ష రూపాయలతో ఆ కంపెనీ పెట్టడం ఎలా సాధ్యమని నిలదీశారు. ఆ కంపెనీకి వేల కోట్ల భూములు ఎలా కేటాయించారని ప్రశ్నించారు. రూ.2వేల కోట్ల విలువ చేసే స్థలాన్ని రూ.7 వేల కోట్లకు కేటాయించారని ప్రస్తావించారు. ఆ కంపెనీకి కొండల్‌రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని మంత్రి శ్రీధర్ బాబు ఎలా చెబుతారని నిలదీశారు.

## ప్రతికూల పరిస్థితుల్లోనూ 10.7 శాతం సానుకూల
# ఆర్థిక వృద్ధిరేటు



**అమరావతి, ఆగస్టు 11:** రాష్ట్రం ఎల్‌నినో వంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ 10.7 శాతం సానుకూల ఆర్థిక వృద్ధిరే టు సాధిం చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర వృద్ధిరే టును 15 శాతా నికి తీసుకెళ్లేలా ప్రతి ప్రభుత్వ శాఖ వనరు లను సమర్థవంతంగా నిర్వహిస్తూ నిర్దిష్ట లక్ష్యాలతో ప్రణాళికలు రూపొంది ంచాలని అధికారులను ఆదేశించా రు. క్షేత్రస్థాయి వరకు సమాచా రాన్ని సమగ్రంగా విశ్లేషిస్తూ, సామాన్యుడిపై ఎలాంటి ధరల భారం పడకుండా తగిన కార్యాచరణ చేపట్టాలని సూచించారు.జులై 2026 నెలవారీ నివేదికను ప్రణాళిక శాఖ అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు సచివాలయంలో అందచేశారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదైనప్పటికీ స్థూల ఉత్పత్తి పడిపోకుండా అన్ని ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని సీఎం స్పష్టం చేశారు. వాణిజ్య పన్నుల శాఖ తరహాలోనే ప్రతి ప్రభుత్వ శాఖలోనూ అత్యాధునిక టెక్నాలజీని అనుసం ధానించి నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.

# డీసీసీ కమిటీ సభ్యులకు... మండలాల వారీగా, పలు కమిటీ ఏర్పాటు కోసం పని విభజన అప్పగింత...!!

**జనగామ, ఆగస్టు 11**

జనగామ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ కమిటీలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసి పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతంసంస్థాగత... డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ తెలిపారు.డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లాలో పార్టీ సంస్థాగత బలోపేతం, మండల మరియు గ్రామ కమిటీల ఏర్పాటు ప్రక్రియ పై చర్చించారు. జిల్లాలో చేపట్టిన పని విభజనలో భాగంగా డీసీసీ కమిటీ ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, స్పోక్స్‌పర్సన్, కోశాధికారి, సెక్రటరీలు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులకు పలు మండలాలను కేటాయిస్తూ వర్క్ అలోకేషన్ ఇవ్వడం జరిగింది.కేటాయించిన మండలాల్లో సంబంధిత డీసీసీ కమిటీ సభ్యులు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ మండల కమిటీలతో పాటు ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని డీసీసీ అధ్యక్షురాలు సూచించారు. ప్రతి గ్రామంలో పార్టీకి బలమైన సంస్థాగత నిర్మాణం ఉండేలా చర్యలు తీసుకోవాలని, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు.అలాగే, డీసీసీ కమిటీ సభ్యులు తమకు కేటాయించిన మండలాల్లో నిరంతరం పర్యటిస్తూ తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. నిర్వహించిన పార్టీ కార్యక్రమాలు, సమావేశాలు, మండల, గ్రామ కమిటీల ఏర్పాటు తదితర కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు మరియు పూర్తి వివరాలను ప్రతిరోజూ డీసీసీ గ్రూప్‌లో పంపాలని సూచించారు.వివిధ కమిటీలకు కన్వీనర్ల నియామకంజిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు వివిధ కమిటీలకు కన్వీనర్లను కూడా నియమించారు. కాంగ్రెస్ పార్టీ భవన నిర్మాణం మరియు అభివృద్ధి కమిటీకి వుప్పల సురేష్ బాబు, క్రమశిక్షణ కమిటీకి లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మీడియా ఒ ఇన్ఫర్మేషన్ కమిటీకి గుడి వంశీధర్ రెడ్డి, కార్యాలయ నిర్వహణ కమిటీకి ఉడుత రవి, కార్యక్రమాల అమలు కమిటీకి కొత్త కరుణాకర్ రెడ్డి, జాయినింగ్స్ కమిటీకి కీసర దిలీప్ రెడ్డి, నూతన సభ్యత్వాల కమిటీకి నూకల బాల్ రెడ్డిలను కన్వీనర్లుగా నియమించారు.



అదేవిధంగా యూత్ కాంగ్రెస్‌కు కీసర దిలీప్ రెడ్డి, ఎన్ఎస్‌యూఐకి గుడి వంశీధర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్‌కు ఎల్లందుల బేబీ, మైనారిటీ సెల్‌కు ఎం.డి. మాదర్, ఎస్సీ సెల్‌కు బొట్ల శ్రీనివాస్, ఎస్టీ సెల్‌కు బానోతు భాస్కర్, బీసీ సెల్‌కు వలబోజు శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్‌కు తొటకూరి పాండు కృష్ణ, సోషల్ మీడియా ఒ ఐటీకి గంగం నర్సింహారెడ్డి, లీగల్ సెల్‌కు ధర్మారపు బిక్షపతిలకు బాధ్యతలు అప్పగించారు.అలాగే బూత్ మేనేజ్‌మెంట్ ఒ మెంబర్‌షిప్‌కు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, ట్రైనింగ్ ఒ పొలిటికల్ అఫైర్స్‌కు నరేంద్ర పవార్, పబ్లిక్ గ్రీవెన్సెస్ డిపార్ట్‌మెంట్‌కు వుప్పల సురేష్ బాబు, ఫిషరీస్ కమిటీకి ఉడత రవి, మీడియా ఒ కమ్యూనికేషన్, పబ్లిసిటీ కమిటీకి నూకల బాల్ రెడ్డి, సేవాదళ్‌కు జిల్లెల్ల సిద్ధారెడ్డి, ×చీుఖజకు కొత్త కరుణాకర్ రెడ్డిలను బాధ్యతల్లో నియమించారు.పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రతి మండలం, ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలు చురుగ్గా జరిగేలా అన్ని కమిటీలు, విభాగాలు సమన్వయంతో పనిచేయాలని డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ గారు కోరారు. పార్టీ కార్యక్రమాలు, కమిటీల ఏర్పాటు మరియు ఇతర సంస్థాగత కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా పూర్తి చేయాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో వైటీడీఏ మెంబర్, టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు లోకుంట్ల ప్రవీణ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వేముల మల్లేష్, డీసీసీ ప్రధాన కార్యదర్శులు జిల్లెల్ల సిద్ధారెడ్డి, బానోతు భాస్కర్, డీసీసీ సెక్రటరీలు బొల్లంపల్లి నాగేందర్, ధాత్రపు నరేష్, వేణు వందన, బానోతు నరేందర్, రాజేష్, గణేష్, అంజయ్య పాల్గొన్నారు.

# జనగామ జిల్లాలో మండలాల వారీగా కాంగ్రెస్ పార్టీ కన్వీనర్లకు బాధ్యతల కేటాయింపు...!

**డిసిసి అధ్యక్షులు ధనవంతి లక్ష్మీనారాయణ నాయక్ లకావత్...!!**



**జనగామ, ఆగస్టు 11 :** జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ లకావత్ ఆధ్వర్యంలో... మండలాల వారీగా పార్టీ బాధ్యతలను కన్వీనర్లకు కేటాయించారు.జిల్లాలోని మండలాలకు కేటాయించిన కన్వీనర్లు...! కొడకండ్ల , దేవరుప్పుల-- ఉడుత రవి, జఫర్‌గఢ్ , తరిగొప్పుల-- కీసర దిలీప్ రెడ్డి, పాలకుర్తి, చిల్పూర్ -- గుడి వంశీధర్ రెడ్డి, రఘునాథపల్లి, లింగాల ఘన్‌పూర్ -- కొత్త కరుణాకర్ రెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్ మండలం , టౌన్-- నూకల బాల్ రెడ్డి, జనగామ మండలం,టౌన్-- ఉప్పల సురేష్ బాబు, నర్మెట్ట , బచన్నపేట-- లింగాల జగదీశ్ చందర్ రెడ్డిలను... కేటాయించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ... ఆయా మండలాల్లో పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేసి, గ్రామస్థాయి నుంచి పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయాలని డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ లకావత్ సూచించారు.

# మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాలో కాంగ్రెస్ కమిటీ సమావేశాలు


**- కాంగ్రెస్ కమిటీ సమావేశాలకు తేదీలు ఖరారు**

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రకటన**

**మేడ్చల్--మల్కాజ్‌గిరి, ఆగస్టు 11:**

మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ మండలాల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ముఖ్య నాయకుల తో సమావేశాలు నిర్వహించనున్నట్లు డీసీసీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు.

పార్టీ సంస్థాగత వ్యవహారాలు, మండలాల వారీగా పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, పార్టీ బలోపేతం తదితర అంశాలపై సమావేశాల్లో చర్చించనున్నట్లు తెలిపారు. సమావేశాలకు సంబంధిత మండలాల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, డివిజన్/మున్సిపల్ హాజరుకావాలని సూచించారు.



+91 9391036130
thotakurajangaiah128@gmail.com

**MEDCHAL-MALKAJGIRI DISTRICT CONGRESS COMMITTEE**
Gandhi Bhavan Hyderabad - 500001

**Thotakura Vajresh Yadav**
DCC President & Medchal Constituency Incharge

తేది : 11-08-2026

ఏఐసిసి మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ తోటకూర వజ్రేష్ యాదవ్ గారు మరియు టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీ గజ్జల కాంతం గారి అధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలోని 16 డివిజన్ల కమిటీలు, కమిటీలోని అన్నీ అనుబంధ సంఘాల అధ్యకులకు పేర్ల సేకరణ సమావేశాలు మరియు BLAల సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ. ఏం.సుధీర్ రెడ్డి గారు, మాజీ జిల్లా అధ్యకులు శ్రీ హరివర్ధన్ రెడ్డి గారు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ నక్క ప్రభాకర్ గౌడ్ గారు జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, బ్లాక్ అధ్యకులు, మాజీ మేయర్ & డిప్యూటీ మేయర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్& వైస్ చైర్మన్లు మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ డివిజన్ అధ్యకులు, ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళా కాంగ్రెస్, యూత్ మరియు ఎన్ఎస్ యూఐ అధ్యకులు పాల్గొంటారు.

| క్రమ సంఖ్య | డివిజన్ పేరు | తేది | సమయం |
| --- | --- | --- | --- |
| 1 | మేడ్చల్ | 12-08-2026 | ఉదయం 11:00 |
| 2 | కిష్టాపూర్ | | మధ్యాహ్నం 01:00 |
| 3 | శామీర్పేట్ | | మధ్యాహ్నం 03:00 |
| 4 | కీసర | | సాయంత్రం 05:00 |
| 5 | ఘట్కేసర్ | 13-08-2026 | ఉదయం 10:00 |
| 6 | చంద్రపురి కాలనీ | | మధ్యాహ్నం 12:00 |
| 7 | జవహార్ నగర్ | | సాయంత్రం 03:00 |
| 8 | నాగారం | | సాయంత్రం 06:00 |
| 9 | దమ్మాయిగూడ | 18-08-2026 | ఉదయం 10:00 |
| 10 | పోచారం | | మధ్యాహ్నం 01:00 |
| 11 | మేడిపల్లి | | సాయంత్రం 03:00 |
| 12 | పీర్జాదిగూడ | | సాయంత్రం 06:00 |
| 13 | ఏదులాబాద్ | 19-08-2026 | ఉదయం 10:00 |
| 14 | గుండ్లపోచంపల్లి | | మధ్యాహ్నం 01:00 |
| 15 | చెంగిచెర్ల | | సాయంత్రం 03:00 |
| 16 | బోడుప్పల్ | | సాయంత్రం 06:00 |

ఈ కార్యక్రమాలను పై షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని డివిజన్ అధ్యకులు, జిల్లా కార్యవర్గానికి మరియు ముఖ్యనాయకులకు తెలియచేస్తున్నాను.

దన్యవాదములు,

ఇట్లు,

(తోటకూర వజ్రేష్ యాదవ్).

ADDRESS: 9-46/2 Prashanth Nagar Colony, Boduppal Muncipal Corporation, Medipally Mandal, Medchal Malkajgiri District, Telangana, India

సమావేశాల షెడ్యూల్
క్రమ సంఖ్య
మండలం
తేదీ సమయం
1
మేడ్చల్
12-08-2026
ఉదయం 11:00
2
కీసర
12-08-2026
మధ్యాహ్నం 1:00
3
శామీర్‌పేట్
12-08-2026
మధ్యాహ్నం 3:00
4
కీసర
12-08-2026
సాయంత్రం 5:00
5
మల్కాజ్‌గిరి
13-08-2026
ఉదయం 10:00
6
చందాపూర్ కాలనీ
13-08-2026
మధ్యాహ్నం 12:00
7
జవహర్‌నగర్
13-08-2026
మధ్యాహ్నం 3:00
8
నాగారం
13-08-2026
సాయంత్రం 6:00
9
దమ్మాయిగూడ
18-08-2026
ఉదయం 10:00
10
పోచారం
18-08-2026
మధ్యాహ్నం 1:00
11
మేడిపల్లి
18-08-2026
మధ్యాహ్నం 3:00
12
పీర్జాదిగూడ
18-08-2026
సాయంత్రం 6:00
13
ఏదులాబాద్
19-08-2026
ఉదయం 10:00
14
ఘట్‌కేసర్
19-08-2026
మధ్యాహ్నం 1:00
15
చంగిచెర్ల
19-08-2026
మధ్యాహ్నం 3:00
16
బోడుప్పల్
19-08-2026
సాయంత్రం 6:00

సమావేశాలను విజయవంతం చేసేందుకు జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు సమన్వయంతో పనిచేయాలని తోటకూర వజ్రేష్ యాదవ్ కోరారు.

# సర్పంచ్ ప్రవంతి సతీష్ దాతృత్వం ఉత్సవాలలో లక్షల్లో విరాళం

**- సర్పంచ్ ప్రవంతి సతీష్ ను ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ**





**చేగుంట, ఆగస్టు 11**

చేగుంట మండల కేంద్రంలో గత మూడు రోజులుగా జరిగిన శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయ ఆషాడ మాస ఉత్సవాలకు స్థానిక సర్పంచ్ ప్రవంతి సతీష్ సుమారు 4,50,000 రూపాయల వరకు సొంత నిధులు ఖర్చు చేశారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్ ప్రవంతి సతీష్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఉసికె శ్రీనివాస్ మాట్లాడుతూ, మూడు రోజులపాటు జరిగిన ఉత్సవాలన్నీ సర్పంచ్ కుటుంబ ఆర్థిక సహకారంతోనే ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి సంవత్సరం సర్పంచ్ కుటుంబం సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని, అమ్మవారి కృపా కటాక్షాలు ఆ కుటుంబంపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, సంద్రుగు సతీష్, గడ్డమీది బాలేష్, ఉదయ్ భాస్కర్, సంద్రుగు స్వామి, సిద్ధిరాములు, సత్యనారాయణ, రవి, పులబోయి న రఘుపతి తదితరులు పాల్గొన్నారు.


# ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**మంచితనం జర్నలిస్ట్ కుత్బుల్లాపూర్:**

షాపూర్‌నగర్ వెజిటబుల్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ మార్కెట్ సమీపంలోని శ్రీ నల్లపోచమ్మ తల్లి ఆలయంలో ఆషాఢ మాస బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. నల్లపోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.అనంతరం షాపూర్‌నగర్ మార్కెట్ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కూన రాఘవేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ సభ్యులు గుమ్మడి వెంకటేష్, షేక్ అజ్జు, రవి, నాని, జగన్, విజయ్, ప్రభాకర్ రెడ్డి, ఆలయ నిర్వాహకులు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# కాఫీ తో కవిత :



**హెచ్చరిక :**
రబ్బరులా
భలే సాగుతోందని..
రెచ్చి పోయి
సాగ దీయకు ఆలిని !
"తెగిం"చి తిరగబడితే
గ్రహించు
దెబ్బ తినేది నువ్వేనని !

" వసుధ " 9490832787

TGTEL/25/A4111
MANCHITANAM JOURNALIST DAILY

# చలివాగు నుంచి సాగు నీరందించాలి రైతులతో కలిసి మాజీ
## ఎమ్మెల్యే గండ్ర ధర్నా గంటపాటు స్తంభించిన రాకపోకలు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా:** చలివాగు ప్రాజెక్టు నుంచి రైతులకు సాగు నీరందించాలని డిమాండ్ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండలంలో గల రూపిరెడ్డిపల్లి వద్ద పరకాల జాతీయ రహదారిపై భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. చలివాగు ప్రాజెక్టు నుంచి వెంటనే రైతులకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు పూర్తయిన ఇప్పటి వరకు చలివాగు ప్రాజెక్టుకు సాగునీరు అందించకపోవడంతో రైతులు వరినారు సాగు చేయలేని దుస్థితి నెలకొందని, వందలాది మంది రైతులు సాగునీటి కోసం తండ్లాడుతున్నారన్నారు.




ఇప్పటికైనా ఈ కసాయి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల బాధలు తెలుసుకొని వెంటనే రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదా రిపై రైతులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించడంతో సుమారు గంటపాటు రాక పోకలు స్తంభించిపోయాయి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే మట్టి దందా యంత్రాలతో యథేచ్ఛగా
## తవ్వకాలు మామూళ్ల మత్తులో అధికారులు

**మాగనూరు :** నారాయణపేట జిల్లా మాగనూరు మండల పరిధిలోని నల్లగట్టు శివారులో పట్టపగలే భారీ యంత్రాలతో మట్టి తవ్వకాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎక్స్‌కవేటర్లతో మట్టిని తవ్వి టిప్పర్లలో తరలిస్తున్న దృశ్యాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మట్టి తవ్వకాలకు సంబంధిత శాఖల నుంచి అనుమతులు తీసుకున్నారా తవ్విన మట్టిని తరలించేందుకు రవాణా అనుమతులు ఉన్నాయా అనే అంశాలను అధికారులు పరిశీలించాల్సి ఉందని స్థానికులు కోరుతున్నారు. మైనర్ మినరల్స్ తవ్వకం, రవాణా, అక్రమ క్వారీయింగ్‌ను అరికట్టాల్సిన బాధ్యత మైనింగ్ శాఖపై ఉందని వారు గుర్తుచేస్తున్నారుగత కొన్ని నెలలుగా మట్టి



తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాల్లో రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారులు తనిఖీలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ఎలాంటి అడ్డంకులు లేకుండా ఎక్స్‌కవేటర్లు, టిప్పర్లు తిరుగుతుండటంపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకుండానే ఇంత బహిరంగంగా తవ్వకాలు ఎలా కొనసాగుతున్నాయని ప్రశ్నిస్తున్నారు.

**భారీ గోతులతో ప్రమాదం**

అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు చేపడితే భూమి స్వరూపం దెబ్బతినడంతోపాటు భారీ గోతులు ఏర్పడి వర్షాకాలంలో ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణంపై పడే ప్రభావాన్ని కూడా అధికారులు పరిశీలించాలని కోరుతున్నారు.

మట్టి తవ్వకాలకు అనుమతులు ఉన్నాయా అనే విషయంపై కృష్ణ తహసీల్దార్ శ్రీనివాసులను వివరణ కోరగా.. ప్రస్తుతం మూడు రోజుల సెలవులు ఉన్నాయని, ఇప్పటి వరకు ఎవరికీ మట్టి తవ్వకాలకు అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. దీంతో నల్లగట్టు శివారులో జరుగుతున్న తవ్వకాలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, అనుమతులు లేకుండా తవ్వకాలు జరుగుతున్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రిటైర్డ్ ఆర్మీ జవాన్ మృతి కేసులో
## నలుగురి అరెస్ట్ నార్సింగి ఎస్ఐ

**హైదరాబాద్:** హైదర్ షాకోట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ మృతి కేసులో నలుగురిని అరెస్ట్ చేశామని నార్సింగి ఇన్‌స్పెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి వెల్లడించారు. ఈ ప్రమాదానికి కారణమైన కారు ఓనర్ శంషాబాద్‌కు చెందిన క్రాంతి గౌడ్‌గా గుర్తించినట్లు తెలిపారు. మంగళవారం ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఆయన మాట్లాడుతూ.. హైదర్ షా కోటలోని తన అత్తగారింటికి బోనాల పండుగ సందర్భంగా అతడు వచ్చారని చెప్పారు. తన బావమరిది వికాస్ గౌడ్‌తో కలిసి పార్టీ చేసుకున్నారని అన్నారు. అనంతరం తెల్లవారుజామున టిఫిన్ చేద్దామని లంగర్ హౌస్ వైపు వారంతా కారులో అతి వేగంగా బయలుదేరారని పేర్కొన్నారు. ఆ క్రమంలోనే రిటైర్డ్ ఆర్మీ జవాన్ రవీందర్‌తోపాటు బైక్‌ను కారుతో ఢీకొట్టారని తెలిపారు. అయితే రవీందర్ అక్కడికక్కడే మరణించగా.. బైక్‌పై ఉన్న ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారని చెప్పారు. ఈ కేసులో పట్టుబడిన నలుగురికి బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేశామన్నారు. వీరంతా మద్యం




సేవించినట్లు నిర్ధారణ అయిందన్నారు. అలాగే వీరికి డ్రగ్స్ పరీక్షలు కూడా నిర్వహించగా.. నెగిటివ్ వచ్చిందని పేర్కొన్నారు. ఈ ప్రమాదానికి కారణమైన వీరిపై 204 పార్ట్ 4 ఐపీసీతోపాటు మోటార్ వెహికల్ యాక్ట్ కింద కేసులు నమోదు చేశామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి అమాయకుల ప్రాణాలు తీయొద్దని ప్రజలకు నార్సింగ్ ఇన్‌స్పెక్టర్ విజ్ఞప్తి చేశారు.

సోమవారం తెల్లవారుజామున హైదర్ షాకోట్ ఎస్ఎంపీ స్కూల్ సమీపంలో మహేంద్ర ఎస్‌యూవీ 350 కారు బీభత్సం సృష్టించింది. రోడ్డు పక్కన వెళ్తున్న పాదచారులపైకి కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి రవీందర్ గాలిలోకి ఎగిరిపడి అక్కడికక్కడే మరణించారు. అనంతరం బైక్ మీదకు కారు వెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఆ తర్వాత కారులో వారంతా పరారీ అవుదామనుకున్నారు. కానీ కారు ముందుకు కదల్లేదు. దీంతో కారు వదిలి వారంతా అక్కడి నుంచి పరారైయ్యారు.

ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరున్నారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. రవీంద్ర మృతదేహన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలోని సీసీ టీవీ కెమెరాలను జల్లెడ పట్టిన పోలీసులు.. నిందితులను అరెస్ట్ చేశారు. కారు రాంగ్ రూట్‌లో రావడంతోపాటు వారంతా మద్యం తాగి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

# గుడిమల్కాపూర్‌లో బాలుడిపై తండ్రి దాడి ఘటన
## చికిత్స పొందుతూ చిన్నారి మృతి

**హైదరాబాద్ :** గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కన్నతండ్రి దాడిలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాలుగేళ్ల బాలుడు మృతి చెందాడు. ఇటీవల పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్‌వే పిల్లర్ నంబర్ 104 సమీపంలో తండ్రి సల్మాన్.. కన్న కొడుకు అర్మాన్‌ను పిల్లర్‌కు గుద్ది నేల మీద పడేశాడు. ఆపై డీసీఎం వాహనం కిందకు తోసేందుకు ప్రయత్నించగా స్థానికులు అడ్డుకున్నారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు.. బాలుడిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. భార్యాభర్తల మధ్య గొడవ కారణంగా కొడుకు పట్ల తండ్రి ఇంతటి దారుణానికి పాల్పడ్డాడు. తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ బాలుడు అర్మాన్



మృతిచెందాడు. భార్యతో గొడవ జరుగుతున్న సమయంలో బాలుడిపై దాడి చేసినట్లు సమాచారం. బాలుడి మృతితో హత్య కేసుగా మారుస్తూ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇప్పటికే నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

## తెలంగాణలో తగ్గుతున్న ప్రభుత్వ స్కూళ్ల సంఖ్య

**హైదరాబాద్:** తెలంగాణలో ప్రభుత్వ స్కూళ్ల సంఖ్య క్రమంగా తగ్గుతున్నది. గడిచిన ఏడాదితో పోలిస్తే.. 2025–26 సంవత్సరంలో 1969 ప్రభుత్వ స్కూళ్లు మూతపడ్డాయి. మరో వైపు ప్రైవేటు స్కూళ్ల సంఖ్య మాత్రం రాష్ట్రంలో పెరుగుతున్నట్లు తెలిసింది. ఇదే వార్షిక సంవత్సరంలో రాష్ట్రంలో 771 ప్రైవేటు స్కూళ్ల సంఖ్య పెరిగినట్లు విద్యాశాఖకు చెందిన యునిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్ డేటా ద్వారా వెల్లడైంది. గత పదేళ్లలో తెలంగాణలో యూడీఐఎస్ఈ ప్లస్ డేటా ప్రకారం ప్రైవేటు స్కూళ్ల సంఖ్య 41 శాతం పెరిగింది. వీటిల్లో విద్యార్థుల ఎన్‌రోల్మెంట్ 64.5 శాతంగా ఉన్నట్లు తెలిసింది.

మరో వైపు ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల నమోదు ప్రక్రియ క్షీణించింది. ఎన్‌రోల్మెంట్ 8 శాతం తగ్గినట్లు డేటా ప్రకారం తెలుస్తోంది. ప్రైవేటు స్కూళ్లు పేరెంట్స్, విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి. మూతపడినట్లు తెలుస్తోంది.


# పూడ్చిపెట్టిన పసికందు మృతదేహం
## మాయం పోలీసుల విచారణ




**హైదరాబాద్:** నగరంలోని పంజాగుట్ట శ్మశానవాటికలో పసికందు మృతదేహం మాయం కలకలం రేపుతోంది. శ్మశానవాటికలో పూడ్చిపెట్టిన ఆరు నెలల పసికందు మృతదేహం అదృశ్యమైంది. చార్మినార్ ఘూన్సీబజార్‌కు చెందిన దంపతులకు ఆరు నెలల క్రితం కవలలు పుట్టారు. అనారోగ్యంతో బాధపడుతున్న కవలలకు బంజారాహిల్స్‌లోని ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స అందించారు. అయితే చికిత్స పొందుతూ గత శనివారం ఓ పసికందు మృతి చెందింది. దీంతో కుటుంబసభ్యులు.. పంజాగుట్ట హిందూ శ్మశానవాటికలో మృతదేహాన్ని ఖననం చేశారు. మరో చిన్నారి కూడా ఆదివారం రాత్రి చికిత్స పొందుతూ మృతిచెందింది. నిన్న రెండో పసికందు అంత్యక్రియల కోసం కుటుంబసభ్యులు శ్మశానవాటికకు వచ్చారు. ఈ క్రమంలో మొదటి చిన్నారిని పూడ్చిన ప్రాంతంలో గుంత తీసి ఉండటాన్ని గుర్తించారు. గోతిలో మృతదేహం కనిపించకపోవడంతో కుటుంబసభ్యులు షాక్‌కు గురయ్యారు. రెండో పసికందు అంత్యక్రియలు నిర్వహించిన అనంతరం.. ఈ వ్యవహారంపై బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. శ్మశానవాటిక కాటికాపరులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే ఈ విషయాన్ని బంజారాహిల్స్ పోలీసులు గోప్యంగా ఉంచడం చర్చనీయాంశంగా మారింది.

# జీఆర్ఎంబీలో జరిగే మీటింగ్‌ను బాయ్‌కాట్
## చేయకపోతే జలసౌధను ముట్టడిస్తాం కేటీఆర్

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆనాడు కేసీఆర్ నాయకత్వంలో 7 ప్రాజెక్టులకు అనుమతిచ్చిందే మీ కేంద్ర ప్రభుత్వం.. 7 ప్రాజెక్టులకు ఆనాడు మేము కష్టపడి అనుమతులు సాధించిన తర్వాత ఇవాళ అనుమతులు రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టుబడితే జీఆర్ఎంబీ ఎజెండాలో పెట్టారు. మీకు రేషం, పౌరుషం ఉంటే ఆ మీటింగ్‌ను బాయ్‌కాట్ చేయండి.. అని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ విషయమై కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. అసలు బీజేపీ సిగ్గుంటే మీరిచ్చిన అనుమతులు మీరురద్దు చేయాలని మీ పార్ట్‌నర్ ఎవరైతే అడుగుతున్నారో.. ఎందుకు రద్దు చేయాలని వారిని ప్రశ్నించండి.. కేంద్ర ప్రభుత్వమే అనుమతిచ్చి కేంద్రప్రభుత్వ ఆధీనంలో ఉండే జీఆర్ఎంబీని రద్దు చేయాలని అజెండాలో పెడుతుంటే సిగ్గులేకుండా మాట్లాడటానికి బీజేపీవాళ్లకు ఏరకంగా మనసు వస్తుందో.. ఏ రకంగా నోరు వస్తుందో నాకైతే అర్థం కావడం లేదు. నీళ్లు, నిధులు, నియామకాలు.. వీటి ఆధారంగా జరిగిన ఉద్యమమే తెలంగాణ ఉద్యమం. అలాంటి ఉద్యమంలో మేం రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా బ్రహ్మాండంగా రాష్ట్రం సాధించిన తర్వాత ఒక్కో నీటి బొట్టును ఒడిసి పట్టి తెలంగాణ బీడు భూములకు మలిపే ప్రయత్నం చేసినం. అది కాళేశ్వరం, సీతారామ, పాలమూరు-రంగారెడ్డి అయితేనేమీ.. ఇంకా చనాకా-కొరాట లాంటి చిన్న ప్రాజెక్టులు చాలా ఉన్నాయి. అలాంటి అన్నీ ప్రాజెక్టులు వాటితోపాటు మిషన్‌కాకతీయ ప్రాజెక్టులన్నీ చేసి తెలంగాణ నీటి వనరులకు పెద్ద ఎత్తున న్యాయం జరిగే విధంగా, నీటి వనరులను కాపాడుకునే విధంగా మేం ప్రయత్నం చేశాం. అందులో భాగంగా



అనుమతులు తెచ్చాం. ఇవాళ ఆ అనుమతులన్నింటిని తుంగలో తొక్కుతం. మా చెప్పు చేతల్లో కేంద్రప్రభుత్వం ఉంది.. కేంద్రం జుట్టు నా చేతుల్లో ఉంది కాబట్టి నేను ఆడించినట్టే ఆడాలని చంద్రబాబు నాయుడు అనుకుంటే పోరాటం చేసేందుకు వేం సిద్ధంగా ఉన్నామన్నారు. చంద్రబాబునాయుడుకు, ఏపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా. మా నాయకుడు కేసీఆర్ బేసిన్లు లేవు.. బేషజాలు లేవు నీళ్లు వాడుకుందామని ఎప్పుడో చెప్పారు. కానీ మా కడుపు కొట్టి మా ప్రాజెక్టుల అనుమతులు రద్దు చేస్తామంటే ఊరుకోం. మీరు పోలవరం కట్టుకుంటే మేమేం అనలేదు కదా.. మీరు పట్టి సీమ నీళ్లు లిఫ్ట్ చేసుకుంటుంటే మేమేం అనలేదు. మాకొచ్చిన అనుమతులను చెడగొట్టకండి అని మేం అంటున్నం. కేంద్రప్రభుత్వం నా చెప్పుచేతల్లో ఉంది.. నేను ఆడిచ్చినట్టు ఆడే చెంచాగాడు తెలంగాణ ముఖ్యమంత్రి ఇక్కడున్నడు కదా.. అని అనుకుంటే తెలంగాణ రైతుల తరపున పోరాటమ చేసేందుకు మేం సిద్ధంగా ఉన్నామన్నారు. జలసౌధలో జరిగే మీటింగ్‌ను రాష్ట్ర ప్రభుత్వం బాయ్‌కాట్ చేయకపోతే.. ఎజెండా మార్చి ఈ 7 ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేసే అంశాలను తొలగించకపోతే తెలంగాణలో తప్పకుండా జల ఉద్యమం నిర్మాణం చేస్తామని చెప్పాం. ఆ రోజు జలసౌధను ముట్టడిస్తామని హెచ్చరించారు.

# బాల్టిమోర్‌లో ఘనంగా
## ముగిసిన ఆటా మహాసభలు

**బాల్టిమోర్ :** అమెరికన్ తెలుగు అసోసియేషన్ 19వ మహాసభలు, యువజన సదస్సు దిగ్విజయంగా ముగిశాయి. అమెరికాలోని మేరీల్యాండ్ రాష్ట్రం, బాల్టిమోర్ కన్వెన్షన్ సెంటర్‌లో మూడు రోజుల పాటు (జూలై 31 నుంచి ఆగస్టు 2 వరకు) ఘనంగా జరిగాయి. ఉత్తర అమెరికాలోని వివిధ రాష్ట్రాల నుంచే కాకుండా ప్రపంచ నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన తెలుగు ప్రజలతో బాల్టిమోర్ నగరం ఒక మినీ తెలుగు సీమను తలపించింది. తెలుగు భాషాభిమానం, సామాజిక ఐక్యత, ఆర్థిక పురోగతి, భావితరాల చైతన్యానికి ప్రతీకగా నిలిచిన ఈ మహాసభలు 'సూపర్ డూపర్ హిట్' అని ఈ సమావేశాలకు హాజరైన ప్రతినిధులు అభివర్ణించారు. ఆటా చరిత్రలోనే ఈ వేడుకలు ఒక చిరస్మరణీయ మైలురాయిగా నిలిచాయని వక్తలు కొనియాడారు.

ఈ మహాసభలకు అమెరికా జాతీయ రాజకీయ దిగ్గజాలతో పాటు భారతదేశానికి చెందిన ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. మేరీల్యాండ్ గవర్నర్ వెస్‌మూర్ మాట్లాడుతూ.. మేరీల్యాండ్, అమెరికా సమగ్ర అభివృద్ధిలో తెలుగు ప్రవాసుల పాత్రను కొనియాడారు. సాంకేతికత, వైద్యం, విద్య, వ్యాపారం,



పౌర సేవల్లో తెలుగు వారి నిబద్ధతను అభినందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మేరీల్యాండ్ లెఫ్టినెంట్ గవర్నర్ అరుణా మిల్లర్ మాట్లాడుతూ.. పిల్లల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం ద్వారా అమెరికన్ సమాజంలో ఉన్నత అవకాశాలను సాధించవచ్చని సూచించారు.

వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ గజాలా ఎఫ్ హష్మీ తన హైదరాబాద్ జ్ఞాపకాలైన పాతబస్తీ, చార్మినార్, లాడ్ బజార్, హైదరాబాదీ బిర్యానీ, రైలు ప్రయాణాలను వివరించడంతో ప్రేక్షకులు చప్పట్లు కొట్టారు. ప్రవాసులు పౌర, రాజకీయ ప్రక్రియల్లో చురుగ్గా పాల్గొనాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర ప్రగతి, మౌలిక వసతులు, పెట్టుబడి అవకాశాలను వివరిస్తూ రాష్ట్రాభివృద్ధికి, ఉపాధి కల్పనకు ప్రవాస పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమాజ ఐక్యతను చాటారు

TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్
MANCHITANAM JOURNALIST DAILY
దినపత్రిక



# మాజీ ఎమ్మెల్యే మేకపాటి
## విక్రమ్‌రెడ్డిపై కేసు నమోదు

**నెల్లూరు :** వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. విక్రమ్‌తోపాటు మరో 13 మంది వైసీపీ నేతలపైనా కేసులు నమోదయ్యాయి. నెల్లూరు జిల్లా ఆత్మకూరులో అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించారంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. గత ఏడాది ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీలో అవకతవకలు జరిగాయంటూ, వీటిపై సీబీఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైసీపీ నేతలతో కలిసి విక్రమ్‌రెడ్డి గత నాలుగు రోజులుగా ఆత్మకూరులో రిలే నిరాహార దీక్షలు చేశారు.ఆపై నిన్న(సోమవారం) మున్సిపల్ బస్టాండ్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించేందుకు యత్నించారు. అయితే ర్యాలీకి ముందస్తు అనుమతి లేదంటూ జేఆర్‌పేట వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో వైసీపీ నేతలు వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ ర్యాలీకి సంబంధించి అనుమతి లేదంటూ విక్రమ్ రెడ్డితో పాటు 13 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు.




# లోకేశ్ ఆదేశాలు థాయ్‌లాండ్‌లో విద్యార్థులతో
## మాట్లాడిన ఏపీ భవన్ అధికారులు




**అమరావతి:** థాయ్‌లాండ్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులతో ఏపీ భవన్ అధికారులు మాట్లాడారు. ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆదేశాల మేరకు విద్యార్థుల పరిస్థితిపై అధికారులు ఆరా తీశారు. ప్రస్తుతం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి అవసరమైన సహాయంపై వివరాలు సేకరించారు. విద్యార్థుల పరిస్థితికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని థాయ్‌లాండ్‌లోని భారత రాయబారికి పంపించారు. థాయ్‌లాండ్‌లో స్థానిక కరెన్సీ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు ఏపీ భవన్ అధికారులు తెలిపారు.విద్యార్థులకు సహాయం అందేలా తక్ ఇమ్మిగ్రేషన్ అధికారులకు సూచనలు ఇవ్వాలని భారత రాయబారిని అధికారులు కోరారు. అలాగే విద్యార్థులను సురక్షితంగా స్వదేశానికి పంపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని, వారిని సురక్షితంగా దేశానికి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఏపీ భవన్ అధికారులు వెల్లడించారు.

# అమరావతిలో సీడ్ యాక్సెస్ రోడ్డు
## నిర్మాణానికి తొలగిన అడ్డంకులు

**అమరావతి:** అమరావతిలో సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి అడ్డంకులు తొలిగాయి. ఈ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూమిని సేకరించేందుకు అధికారులు ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ రెండు వేర్వేరు వ్యాజ్యాలు దాఖలయ్యాయి. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఈ వ్యాజ్యాలను కొట్టివేసింది.ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చల్లా గుణరంజన్ తీర్పు ఇచ్చారు. అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ విషయంలో అధికారులు చట్టనిబంధనలు అనుసరించలేదని, భూసేకరణ నోటిఫికేషన్‌తో పాటు దానికి అనుగుణంగా ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ పెనుమాక, ఉండవల్లి గ్రామాలకు చెందిన పలువురు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.




# శ్రీకాళహస్తి హత్య కేసును ఛేదించిన
## పోలీసులు నలుగురి అరెస్ట్

**తిరుపతి:** శ్రీకాళహస్తిలో సంచలనంగా మారిన హత్య కేసును తిరుపతి జిల్లా పోలీసులు ఛేదించారు. ఈ కేసుకు సంబంధించి అంతరాష్ట్ర నేరచరిత్ర కలిగిన నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఆగస్టు 2న రాత్రి 7:30 గంటల సమయంలో శ్రీకాళహస్తి పీఆర్ గేట్ ప్రాంతంలో స్వర్ణముఖి నది కట్టపై శివ అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. కేసు నమోదు చేసిన పోలీసులు.. టెక్నికల్ ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించారు. వారిని అరెస్ట్ చేసి.. హత్యకు ఉపయోగించిన ఆయుధాలు, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.తమిళనాడుకు చెందిన ముగ్గురు, పుత్తూరుకు చెందిన ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై తమిళనాడు రాష్ట్రంలో గతంలో పలు క్రిమినల్ కేసులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. చెన్నైకి చెందిన థొప్పై గణేశన్ గ్యాంగ్‌తో నిందితులకు సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. హత్యకు ఉపయోగించిన బైక్, రెండు కత్తులు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం ప్రత్యేక పోలీసు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. నిందితులపై పీడీ యాక్ట్ నమోదు చేసేందుకు చర్యలు చేపట్టావన్నారు. కేసును ఛేదించడంలో కీలకంగా పని చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ సుబ్బరాయుడు అభినందించారు.



### ఇంద్రకీలాద్రిపై ఆగస్టు 14 నుంచి 16
### వరకు వరుణ యాగాలు జపాలు




**విజయవాడ:** లోకకల్యాణార్థం, సమృద్ధిగా వర్షాలు కురవాలని ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం దగ్గర త్రయాహ్నిక వరుణ యాగాలు, జపాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జరిపించనుంది. ఈ మేరకు దేవదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఈనెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ప్రత్యేక వైదిక కార్యక్రమాలు నిర్వహించనుంది. దుర్గాఘాట్, పాత యాగశాల వేదికలుగా మూడురోజుల పాటు విశేష హోమాలు, జపాలు, ఘటాభిషేకాలు జరగనున్నాయి.

# ఆక్వా రైతులకు
## ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్




**అమరావతి:** ఆక్వా రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఆక్వా రైతన్నలకు విద్యుత్ రాయితీ కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అన్నదాతలకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50లకే అందించనుంది. ఈ మేరకు ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీపై ఎనర్జీ శాఖ జీవో ఆర్టీ నంబర్-57 జారీ చేసింది. కొత్తగా ప్రకటించిన ఆక్వా జోన్లలోని అర్హత కలిగిన అన్ని ఆక్వా ఫారాలకు రూ.1.50లకే యూనిట్ రాయితీని ఏపీ సర్కార్ కల్పించనుంది.చట్టాల కింద రిజిస్టరైన అన్ని అర్హత కలిగిన ఆక్వా ఫారాలకు కూడా రూ.1.50లకే యూనిట్ విద్యుత్‌ను ఏపీ సర్కార్ అందించనుంది. సుమారు 6,500 రిజిస్టర్డ్ ఆక్వా ఫారాలకు ఈ రాయితీ వర్తించనుంది. భవిష్యత్తులో రిజిస్ట్రేషన్ పొందే అర్హత కలిగిన ఈ ఫారాలకు కూడా రిజిస్ట్రేషన్ తేదీ నుంచి రాయితీ కల్పించనుంది. 2026 జూన్ 1వ తేదీ నుంచి రూ.1.50లకే యూనిట్ రాయితీని అమలు చేయనుంది.

ఆక్వా ఉత్పత్తి వ్యయంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతన్నలకు ఏపీ సర్కార్ నిర్ణయంతో ఊరట కలిగింది. ప్రపంచ ఆక్వా ఎగుమతుల మార్కెట్‌లో పోటీ ధర, నాణ్యతతో నిలదొక్కుకునేందుకు ఈ విద్యుత్ రాయితీ అందించనుంది. ఆక్వా రైతుల వివరాలను మత్స్యశాఖ కు అందించనుంది. మత్స్యశాఖ ప్రతిపాదనను పరిశీలించిన అనంతరం రాయితీ విస్తరణకు ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

# విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న కాంగ్రెస్
# నిజస్వరూపం బయటపడింది పీవీఎన్ మాధవ్

**విశాఖపట్నం:** జార్ఖండ్‌లో గ్రూప్ పరీక్షలో అవకతవకలు జరిగినట్లు తేలిందని.. ఈ క్రమంలోనే విద్యార్థులు ఆందోళన చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. వారిపైనా రబ్బర్ బుల్లెట్స్, లాఠీ ఛార్జి చేశారన్నారు. జీజీవీ, కాంగ్రెస్ ప్రభుత్వమే అక్కడ నడుస్తోందని చెప్పారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ అయినట్లు తెలిసిన వెంటనే పరీక్ష రద్దు చేశామని, పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేశారని వెల్లడించారు. బీజేపీ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న తేడా ఇదే అని చెప్పుకొచ్చారు.జార్ఖండ్‌లో ఎస్ఎస్-సీ పేపర్ లీక్ వల్ల ఎంతో మంది యువత జీవితం రోడ్డుపాలవుతోందని మాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందన్నారు. కేంద్రంలో తప్పు జరిగిందని.. వెంటనే దాన్ని కరెక్ట్ చేశామని అన్నారు. రాహుల్ గాంధీ పిరికివారని.. అందుకే పార్లమెంట్‌కు రాకుండా పారిపోతున్నారని విమర్శించారు. పేపర్ లీక్‌పై చర్చించడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. వైఎస్సార్ హయాంలో జరిగిన పేపర్ లీకేజీలపై జగన్, షర్మిల ముందుకు రావాలన్నారు. వైసీపీ దిక్కుతోచని స్థితిలో ఉందంటూ వ్యాఖ్యానించారు. డీఎస్సీ పూర్తి పారదర్శకంగా జరిగిందని.. ఏం చేయాలో తెలియక వైసీపీ కావాలని రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. క్రీడా కోటాలో ఉద్యోగాలపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చిందని బీజేపీ ఏపీ అధ్యక్షుడు అన్నారు. వైసీపీ చేస్తున్న నిరసనలను ప్రజలు ఛీత్కరించుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రాజశేఖర్ రెడ్డి హయాంలో చేసినట్లు, తమ జీవితాలను నాశనం చేయొద్దని ఉద్యోగులు కూడా ఆందోళన చేశారన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని.. విశాఖలో అత్యధిక స్థానాల్లో కూటమి ప్రభుత్వం గెలుస్తుందని పీవీఎన్ మాధవ్ ధీమా వ్యక్తం చేశారు.



# స్కూల్‌కు వెళ్తూ వాగులో
## కొట్టుకుపోయిన ఉపాధ్యాయురాలు



**కర్లపాద గ్రామం:** పాఠశాలక వెళ్తూ వాగు దాటే క్రమంలో వరద ఉధృతికి ఓ టీచర్ కొట్టుకుపోయింది. ఈ సం ఘటన ఏపీలోని కర్లపాద గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఎం.మణి కర్లపాద ప్రభుత్వ ప్రాథమిక పాఠాశాలలో టీచర్‌గా పని చేస్తున్నారు. ఎప్పటిలాగే సోమ వారం పాఠశాలకు వెళుతుండగా వాగు దాటే క్రమంలో వరద ప్రవాహానికి కొంతదూరం కొట్టుకుపోయా రు.కొంతదూరం వెళ్లాక ఓ చెట్టు కొమ్మను పట్టుకొని రక్షించమని కేకలు వేయడంతో గమనించిన స్థానికులు వెంటనే ఆమెను కాపాడి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా వాగుపై బ్రిడ్జిని నిర్మించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు.

# వైసీపీ పట్ల భవిష్యత్‌లో జాగ్రతగా ఉండకపోతే
# తీవ్ర ఇబ్బందులు మంత్రి అచ్చెన్న

**భీమవరం:** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకి 'అక్వా రంగం' మానస పుత్రిక అని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం పాలకొల్లులో అక్వా సభలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారంటూ ఆ పార్టీ నేతలపై మండిపడ్డారు. రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించి, మన రాష్ట్రం పేరు చెబితే అందరూ అసహ్యించుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరే సమయానికి రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి కూడా డబ్బులు లేని పరిస్థితి ఉందని వివరించారు. ప్రస్తుతం మన రాష్ట్రం వెంటిలేటర్ నుంచి ఆక్సిజన్ పీల్చుకునే స్థాయికి వచ్చామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను కూడా అమలు చేస్తుందని చెప్పారు. 2019లో ఆవేశానికి లోనై ఓ దొంగను, ఓ దోపిడీదారుడిని, ఓ గొడ్డలి పార్టీని అధికారంలోకి తెచ్చారని అన్నారు. గొడ్డలి పార్టీకి స్వేచ్ఛ ఇస్తే.. రాజ్యాంగాన్ని గౌరవించి అధికారం ఇస్తే సర్వ నాశనం చేశాడంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. ఇటువంటి పార్టీ పట్ల భవిష్యత్‌లో జాగ్రతగా ఉండకపోతే.. తీవ్ర ఇబ్బందులు పడతామని ప్రజలను ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు హెచ్చరించారు.అక్వా రంగాన్ని నాశనం చేసిన వ్యక్తి, పరామర్శ పేరుతో రైతుల దగ్గరకు వస్తే, ప్రశ్నించాల్సిన బాధ్యత మీపై లేదా? అని ప్రజలను ఆయన సూటిగా ప్రశ్నించారు. జగన్ హయాంలో అక్వా ఫీడ్‌కు అవసరమైన వస్తువుల ధరలు పెరగక పోయినా.. వాటి ధరలు ఆరు సార్లు పెంచారని చెప్పారు. త్వరలో ఫిష్ మీల్, ఫిష్ ఆయిల్ ధరలను 50 శాతం తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. అదే జరిగితే అక్వా ఫీడ్ ధరలు తగ్గుతాయని తెలిపారు.



మంచితనం దినపత్రిక
MANCHITANAM JOURNALIST DAILY
TGTEL/25/A4111
బుధవారం, ఆగస్టు 12 2026


# పెల్లెట్ గన్ వాడకంపై ఆర్టీఐ నివేదిక
## సీజేపీ నిరసన వేళ 10 మందికి గాయాలు



**న్యూఢిల్లీ:** కాక్రోచ్ జనతా పార్టీ జూలై 20వ తేదీన చేపట్టిన పార్లమెంట్ మార్చ్‌లో విధ్వంసం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ర్యాలీ తీస్తున్న విద్యార్థులపై లాఠీఛార్జ్ చేశారు. ఆ సమయంలో పెల్లెట్ గన్స్( వాడారు. అయితే పెల్లెట్స్ వల్ల సుమారు 10 మంది గాయపడినట్లు ఓ ఆర్టీఐ ఫిర్యాదు ద్వారా వెల్లడైంది. రెండు ఆస్పత్రులు దీనికి సంబంధించిన సమాచారాన్ని ఇచ్చాయి. జూలై 20న జరిగిన పార్లమెంట్ మార్చ్ సమయంలో కనీసం 10 మందికి పెల్లెట్ గాయాలు అయినట్లు తెలిసిందని తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధి సాకేత్ గోఖలే తెలిపారు. తమ ఆస్పత్రిలో 9 మంది పెల్లెట్ గాయాలకు చికిత్స తీసుకున్నట్లు లేడీ హార్డింజే మెడికల్ కాలేజీ తన రిపోర్టులో తెలిపింది. ఇక సఫ్దార్‌జంగ్ ఆస్పత్రిలో ఒకరు పెల్లెట్ గాయాలకు చికిత్స తీసుకున్నారు.ఆర్టీఐ నివేదిక ప్రకారం.. పెల్లెట్ గాయాల గురించి ఎయిమ్స్, రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రుల వివరాలు అందాల్సి ఉన్నది. పెల్లెట్ గన్స్ వాడకంపై తీవ్ర దుమారం రేగుతున్నది. ఢిల్లీ పోలీసులు మాత్రం తాము పెల్లెట్స్ వాడలేదని చెప్పారు. కానీ ఆర్పీఎఫ్ నేతృత్వంలోని ఆర్ఏఎఫ్.. బహుశా పెల్లెట్స్ వాడినట్లు అనుమానిస్తున్నారు. పెల్లెట్ గన్స్ అంశంలోనూ విపక్షాలు ఆందోళన చేపట్టాయి. సీజేపీ నిరసనకారులను అడ్డుకునేందుకు 55 రౌండ్ల నాన్ ఎలక్ట్రికల్ షెల్స్, 15 రౌండ్ల ఎలక్ట్రికల్ షెల్స్, 5 టియ్ గ్యాస్ గ్రేనేడ్లు, రెండు రౌండ్ల యాంటీ రాయిట్ గన్స్, రెండు రౌండ్ల ప్లాస్టిక్ పెల్లట్స్ ను ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ వాడినట్లు తెలిసింది.

# ఇద్దరు మైనర్ కూతుళ్లను చంపి
## తండ్రి ఆత్మహత్యాయత్నం

**బెంగుళూరు:** బెంగుళూరులోని ఓ హోటల్‌లో ఇద్దరు మైనర్ కూతుళ్ల తండ్రి హత్య చేశాడు. ఆ తర్వాత అతను ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేశాడు. ఆ అమ్మాయిలు 5, 10 ఏళ్ల వయసు ఉన్నారు. నిందితుడు 40 ఏళ్ల వ్యక్తి. అతను బెంగుళూరు నార్త్‌లోని నాగవారా నివాసితుడు. డీసీపీ జీకే మిథున్ కుమార్ ప్రకారం.. తాజ్‌హోటల్ సెక్యూర్టీ మేనేజర్ ఇచ్చిన అలర్ట్ ప్రకారం ఇద్దరు చిన్నారులు హత్యకు గురైనట్లు గుర్తించామన్నారు. స్పాట్‌కు వెళ్లిన తర్వాత తండ్రి హత్య చేసినట్లు అనుమానించామని, అతను క్రిటికల్‌గా ఉండడంతో అతన్ని మానిపాల్ ఆస్పత్రికి తరలించామని డీసీపీ మిథున్ కుమార్ తెలిపారు




ప్రాథమిక సమాచారం ఆధారంగా తండ్రియే ఆ ఇద్దరు చిన్నారులను గొంతు నొక్కి చంపినట్లు అనుమానించారు. హత్య ప్రాంతం నుంచి సూసైడ్ నోట్ సేకరించారు.

భార్యతో సమస్యలు ఉన్న కారణంగా హత్య, ఆత్మహ త్యకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. తన భార్యకు ఇతరులతో రిలేషన్ ఉన్నట్లు ఆధా రాలు ఉన్న నేపథ్యంలో నిందితుడు ఆ ఘాతు కానికి పాల్పడి ఉంటారని డీసీపీ వెల్లడించారు.

ఈ ఘటనలో మర్డర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. నిందితుడికి చికిత్స జరుగుతోంది.

# ఢిల్లీలో ఉగ్రదాడులు జరుగవచ్చన్న ఇంటెలిజెన్స్
## అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం

**పాకిస్థాన్:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ దేశంలో ఉగ్రవాద దాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐ మద్దతుతో ఉగ్రవాదులు సరిహద్దుల వద్ద లేదా దేశంలోని ఇతర ప్రాంతాల్లో దాడులకు పాల్పడవచ్చన్న సమాచారంతో కేంద్ర ప్రభుత్వం అప్రమ త్తమైంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ బంగ్లాదేశ్ సరిహద్దుల్లో భద్రతను అత్యంత కట్టుదిట్టం చేస్తూ కీలక చర్యలు చేపట్టింది.ఆగస్టు 15న ఢిల్లీ, జమ్మూకాశ్మీర్ వంటి ప్రాంతాల్లో భద్రతా బలగాల దృష్టి వేడుకలపై కేంద్రీకృతమై ఉంటుందని, ఇదే అదనుగా దాడులకు పాల్పడాలని ఐఎస్ఐ భావిస్తున్నదని 'ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ)' అధికారి ఒకరు తెలిపారు. పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే), బలూచిస్థాన్‌లో నెలకొన్న అంతర్గత సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఐఎస్ఐ ఈ కుట్రలకు పాల్పడుతున్నట్లు నిఘావర్గాలు అంచనా వేస్తున్నాయి.జమ్మూకాశ్మీర్‌లోకి ఉగ్రవాదులను చొరబడేలా చేయడం, బంగ్లాదేశ్ సరిహద్దుల ద్వారా పంపడం వంటి ప్రయత్నాలు జరగవచ్చని హెచ్చరికలు జారీ అయ్యాయి. అంతేకాకుండా, భద్రత తక్కువగా ఉండే టైర్-2 నగరాలను లక్ష్యంగా చేసుకునే ప్రమాదం కూడా ఉంది. కొన్నిసార్లు భద్రతా ఏజెన్సీల దృష్టిని పక్కదారి పట్టించేందుకు ఢిల్లీ లేదా కశ్మీర్‌లో దాడులంటూ తప్పుడు సమాచారం సృష్టించి, మరోచోట దాడికి దిగే వ్యూహం కూడా ఐఎస్ఐ అనుసరించవచ్చని ఓ అధికారి వివరించారు.ఈ హెచ్చరికల నేపథ్యంలో పాకిస్థాన్‌తో ఉన్న పశ్చిమ సరిహద్దులో సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) 'ఆపరేషన్ అలర్ట్' ను ప్రారంభించింది. ఆగస్టు 10 నుంచి 17 వరకు కొనసాగే ఈ ఆపరేషన్‌ను బీఎస్ఎఫ్ సీనియర్ అధికారులు పర్యవేక్షిస్తూ, నిఘా, పెట్రోలింగ్‌ను గణనీయంగా పెంచారు. మరోవైపు బంగ్లాదేశ్ సరిహద్దులో భద్రతను పటిష్టం చేసేందుకు పశ్చిమబెంగాల్‌లోని సరిహద్దు జిల్లాల్లో సుమారు 40 'సబ్సిడరీ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ)' యూనిట్లను ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది.ఈ సరిహద్దు అత్యంత సున్నితమైనది కావడంతో శాశ్వత నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి చొరబాట్లు, స్మగ్లింగ్ వంటి కార్యకలాపాలను ఎప్పటికప్పుడు అడ్డుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నది.




# గౌతమ్ అదానీపై నేరాభియోగాలు
## కేసు డిస్మిస్ చేసిన అమెరికా కోర్టు

**న్యూయార్క్:** అదానీ గ్రూపు చైర్మెన్ గౌతమ్ అదానీకి అమెరికా కోర్టులో ఊరట లభించింది. లంచం కేసులో అదానీపై ఉన్న నేరాభియోగాలను అమెరికా కోర్టు డిస్మిస్ చేసింది. రెండేళ్ల క్రితం అమెరికాలో అదానీపై కేసు దాఖలైన విషయం తెలిసిందే. న్యూయార్క్ ఈస్ట్రన్ డిస్ట్రిక్ట్ జిల్లా కోర్టు ఈ కేసును డిస్మిస్ చేసింది. గౌతమ్ అదానీ, సాగర్ అదానీ, అదానీ గ్రీన్ సీఈవో వినీత్ జైన్‌పై ఉన్న కేసులను డిస్మిస్ చేస్తున్నట్లు కోర్టు చెప్పింది. న్యాయవాది నికోలస్ గారౌఫిస్ ఈ తీర్పును వెలువరించారు. ఈ కేసును డిస్మిస్ చేయడంతో.. అదానీపై నేరాభియోగాలు పర్మనెంట్‌గా కొట్టివేసినట్లు అవుతుంది. ఇదే రకమైన నేరాభియోగాలను మళ్లీ నమోదు చేయరాదు.2024 నవంబర్‌లో గౌతమ్ అదానీపై క్రిమినల్ కేసు పెట్టారు. సోలార్ పవర్ కాంట్రాక్టులు పొందేందుకు భారతీయ ప్రభుత్వ అధికారులకు సుమారు 250 మిలియన్ల డాలర్ల లంచం ఇచ్చినట్లు గౌతమ్ అదానీ, సాగర్ అదానీ, వినీత్ జైన్‌లపై అమెరికా ప్రాసిక్యూటర్లు ఆరోపణలు చేశారు. సోలార్ పవర్ ప్రాజెక్టుల ద్వారా సుమారు 2 బిలియన్ల డాలర్లు ఆర్జించాలని అదానీ గ్రూపు భావించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అమెరికా మార్కెట్‌లో బాండ్లు జారీ చేయడం ద్వారా సుమారు మూడు బిలియన్ల డాలర్లు ఆర్జించారని, దీంట్లో పెట్టుబడిదారులను తప్పుదోవ పట్టించారని అమెరికా ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. కానీ అదానీ గ్రూపు ఈ ఆరోపణలను ఎప్పటికప్పుడు కొట్టిపారేసింది. నిరాధార ఆరోపణలు అని పేర్కొన్నది. చట్టాలు, నిబంధల ప్రకారమే వ్యవహరించినట్లు అదానీ గ్రూపు తెలిపింది.




**తీర్పును స్వాగతించిన అదానీ**

అమెరికా కోర్టు ఇచ్చిన తీర్పు పట్ల గౌతమ్ అదానీ రియాక్ట్ అయ్యారు. కోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నట్లు చెప్పారు. హుందాగా ఆ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని, న్యాయ ప్రక్రియపై గాఢమైన గౌరవం ఉందన్నారు. ఈ సంకట కాలంలో సత్యంపై నమ్మకం, చట్టంపై విశ్వాసంతో ఉన్నట్లు చెప్పారు. ఎక్స్ అకౌంట్‌లో గౌతమ్ అదానీ స్పందించారు. తమపై నమ్మకంతో ఉన్నవారికి ధన్యవాదాలు చెబుతున్నట్లు పేర్కొన్నారు.

ఏదేమైనా తమ పని తాము చేసుకుపోతామని, దేశ నిర్మాణం కోసం శ్రమిస్తామని, విలువలను క్రియేట్ చేస్తామని, బహుల ప్రయోజనాల కోసం పనిచేయనున్నట్లు చెప్పారు. అదే తమ కమి ట్‌మెంట్ అన్నారు.

# ఎయిర్‌ఫోర్స్ వన్ ఎక్కి ఫుడ్ ట్రక్కులోకి మారి
## సీ-32ఏలో ట్రంప్ సీక్రెట్ జర్నీ

**వాషింగ్టన్:** ఇటీవల నాటో సమావేశాల్లో పాల్గొనేందుకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప టర్కీ వెళ్లిన విషయం తెలిసిందే. అయితే ట్రంప్‌ను హతమారుస్తామని ఇరానియన్లు బెదిరించడంతో ఆయన తన తిరుగు ప్రయాణం లో రహస్యంగా వెళ్లిపోయారు. ఖతార్ బహూకరించిన ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో టర్కీ చేరుకున్న ట్రంప్.. బెదిరింపుల నేపథ్యంలో తన రిటర్న్ జర్నీలో పాత ఎయిర్‌ఫోర్స్ వన్‌లో వెళ్తానని ప్రకటించారు. కానీ అంకారాలోని సెన్‌బోగా విమానాశ్రయంలో మరో స్టంట్ జరిగింది. అందరి కళ్లు గప్పి.. ట్రంప్ మూడవ మిలిటరీ ప్లేన్‌లో వెళ్లారు. చాలా చాకచక్యంగా ఆయన ప్లేన్‌ను మార్చేశారు. తొలుత అందరి ముందు పాత ఎయిర్ ఫోర్స్ వన్ విమానాన్ని ఎక్కినట్లు చేశారు.ఆ విమానం లోపలికి వెళ్లిన అతను.. ఆ తర్వాత ఆ విమానం వెనుక ఉన్న ఓ కేటరింగ్ ట్రక్కులోకి మారారు. ఆ తర్వాత ఆ ఫుడ్ ట్రక్కు.. ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన సీ-32ఏ విమానం వద్దకు వెళ్లింది. కేటరింగ్ ట్రక్కు నుంచి ట్రంప్ మిలిటరీ విమానంలోకి వెళ్లారు. ఇక కొన్ని నిమిషాల వ్యవధిలో అంకార విమానాశ్రయం నుంచి రెండు ఎయిర్ ఫోర్స్ వన్ విమానాలు, ఓ మిలిటరీ విమానం లండన్‌కు బయలుదేరాయి. అయితే లండన్‌లో ట్రంప్ మళ్లీ తన పాత ఎయిర్ ఫోర్స్ వన్‌లోకి మారిపోయారు. మరో వైపు అంకారా ఎయిర్‌పోర్టులో జర్నలిస్టులు మాత్రం ఎయిర్‌ఫోర్స్ వన్‌లోకి ఎక్కేశారు. వాళ్లంతా ట్రంప్‌తోనే ట్రావెల్ చేస్తున్నట్లు భావించారు. బ్రిటన్‌లోని ఆర్ఏఎఫ్ మిల్డెన్‌హాల్‌కు తొలుత సీ-32ఏ విమానం చేరుకున్నది.




# మాపై ఆంక్షలు విధించడం అమెరికాకు
## వ్యసనంగా మారింది ఇరాన్

**అమెరికా :** అమెరికా తరచూ తమ దేశంపై ఆంక్షలు విధిస్తు న్నదని, మాపై ఆంక్షలు విధించడం అమెరికాకు ఒక వ్యసనంగా మారిందని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి విమర్శించారు. ఆంక్షలతో ఇరాన్ ను 'ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాం' అని అమెరికా ఆర్థికశాఖ మంత్రి స్కాట్ బెసెంట్ చెప్పడం పై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దౌత్య మార్గంలో లక్ష్యాలను సాధించలేనప్పుడల్లా అమెరికా ఆంక్షలు విధిస్తోందని ఆరోపించారు.లక్ష్యాలు అందుకోలేకపోతే ఆంక్షల తీవ్రత మరింత పెంచుతోందని బఘాయి విమర్శించారు. ఇది ఒక అలవాటుగా, చివరకు వ్యసనంగా మారిందని ఎక్స్ వేదికగా ఆయన మండిపడ్డారు. ఆంక్షలతో ఇరాన్‌ను లొంగదీసుకోవడం సాధ్యం కాదని బఘాయి స్పష్టంచేశారు. దశాబ్దాలుగా ఇలాంటి ఆంక్షలను ఎదుర్కొంటూనే ఉన్నామని చెప్పారు. అమెరి కా నేతలు ఈ చెడు అలవాటును కొన సాగిస్తే.. సంక్షోభం నుంచి గౌరవప్ర దంగా బయటపడే అవకాశాలను వారే దెబ్బ తీసుకుంటారని హెచ్చరించారు.మరోవైపు ఇరాన్ ప్రభుత్వం డిజిటల్ ఆస్తులు, రహస్య బ్యాం కింగ్ నెట్‌వర్క్‌లపై ఆధారపడుతోందని స్కాట్ బెసెంట్ ఆరోపించారు. వారి అక్రమ ఆర్థిక నెట్‌వర్క్‌లను గుర్తించి ధ్వంసం చేస్తామని తెలిపారు.



### అరుణాచల్‌ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో
## అంతర్భాగమే కేంద్రం



**అరుణాచల్‌ప్రదేశ్:** అరుణాచల్‌ప్రదేశ్ ఎప్పటికీ భారత్ లో అంతర్భా గమేనని విదేశాంగ శాఖ మరోసారి స్పష్టం చేసింది. అది ఎప్ప టికీ భారత్‌లో అం తర్భాగంగానే ఉంటుందని పేర్కొన్నది. ఈ వాస్తవాన్ని మార్చడం ఎవరితరం కాదని తేల్చి చెప్పింది. అరుణాచల్‌లో 27 ప్రాంతా లకు భారత పేర్లను అధికారికంగా గుర్తించ డంపై చైనా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో భారత్ ఈ విధంగా స్పందిం చింది.విదేశాంగ శాఖ అధి కార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డారు. అరుణాచల్‌ప్రదేశ్ భార త్‌లో విడదీ యలేని అంతర్భాగమని పేర్కొన్నారు. ఈ విష యంలో ఎలాంటి సందేహాలకు తావులే దన్నారు. భార త నిర్ణయాన్ని 'చెల్లదు' అంటూ చైనా చేసిన ప్రకటనను పరోక్షంగా ఈ వాస్తవాన్ని ఎవరూ మార్చ లేరని స్పష్టం చేశారు.


# వలసదారులకు ఆన్‌లైన్ దరఖాస్తు
## తప్పనిసరి చేయనున్న అమెరికా

**అమెరికా:** వలసలను అరికట్టేలా ఇప్పటికే ఉన్న అన్ని విధానాలను అమెరికా ప్రభుత్వం కఠినతరం చేయనుంది. గ్రీన్‌కార్డు పౌరసత్వం ఆశ్ర యం వంటి ప్రయోజనాలు పొందేందుకు వల సదారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకో వడాన్ని తప్పనిసరి చేయనుంది. మెరుగైన సేవలు అందించేందుకు, నిర్వహణ ఖర్చులను తగ్గించేందుకు 'యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ ఈ కొత్త నిబంధనను తీసుకువచ్చింది.ఈ మేరకు కొత్త నిబంధనను ఫెడరల్ రిజిస్టర్‌లో సోమవారం పబ్లిష్ చేసిం ది. దాంతో ఈ అప్లికేషన్లు ఆన్‌లైన్‌లో 180 రోజులపాటు అందుబాటులో ఉంటే.. వాటిని ఆ తర్వాత పూర్తిగా ఈ ఫైలింగ్ మాత్రమే చేయాల్సి ఉంటుంది. గ్రీన్‌కార్డు దరఖాస్తులు, రెన్యువల్స్, ఫ్యామిలీ బేస్డ్ పిటిషన్‌లు, పౌరసత్వం కోసం, ఆశ్రయం కోసం చేసుకునే అభ్యర్థనలు, ఉపాధి అనుమతి దరఖాస్తులు, తాత్కాలిక రక్షిత హోదా ప్రయోజనాలు పొందేందుకు వలసదారులు ఈ ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.



# ఎఫ్‌సీఆర్‌ఏ బిల్లును జేపీసీకి పంపనున్న కేంద్రం
## ప్రతిపక్షాల ఆందోళనల నేపథ్యంలో నిర్ణయం

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఎఫ్‌సీఆర్ఏ బిల్లుపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. మంగళవారం కూడా లోక్‌సభలో ఈ బిల్లుపై చర్చ జరగగా ప్రతిపక్షాలు అడ్డుకున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ ఆధ్వర్యంలోని ఎన్‌డీయే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి పంపాలని కేంద్రం నిర్ణయించింది. ఫారెన్ కంట్రిబ్యూషన్ (రెగ్యులేషన్) అమెండ్‌మెంట్ బిల్, 2026 (ఎఫ్‌సీఆర్ఏ) పేరుతో ఈ సవరణ బిల్లును కేంద్రం గత మార్చి 25న లోక్‌సభలో ప్రవేశపెట్టింది. తాజాగా దీనిపై చర్చ జరిగింది.అయితే, ఈ బిల్లును ప్రతిపక్షాలతోపాటు పలు క్రిస్టియన్ సంస్థలు కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఇండియాలోని కంపెనీలకు, స్వచ్ఛంద సంస్థలకు విదేశాల నుంచి అందుతున్న నిధులపై నియంత్రణకు, పారదర్శకత కోసం కేంద్రం ఈ బిల్లును తీసుకొస్తోంది. ఈ బిల్లు ప్రకారం విదేశాల నుంచి అందుతున్న నిధుల కోసం ఒక ప్రత్యేక పర్యవేక్షణా వ్యవస్థను ఏర్పాటు చేస్తారు. విదేశీ సంస్థలకు చెందిన నిధులు, ఆస్తులు, విరాళాల్ని ఈ సంస్థ పర్యవేక్షిస్తుంది. మతపరమైన సంస్తకు చెందిన ఆస్తుల విషయంలో కూడా ఆయా నిర్వహణా సంస్థలు వాటి ఔన్నత్యాన్ని, విశ్వాసాన్ని కాపా డాలి. ఈ విషయంలో ఏదైనా సంస్థ నిబం ధనలు ఉల్లంఘిస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటారు. ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. ఈ బిల్లును తమిళ నాడుతోపాటు మిజోరం వ్యతిరేకిస్తున్నాయి. ఈ బిల్లును వ్యతిరేకిస్తూ తమిళనాడు ప్రభు త్వం అసెంబ్లీలో తీర్మానం కూడా చేసి ంది.ఎఫ్‌సీఆర్ఏ పోర్టల్ ప్రకారం 2019 నుంచి 2022 మధ్య 13,520 సంస్థలకు విదేశాల నుంచి రూ.55,741 కోట్లు విరాళా లుగా వచ్చాయి. విరాళాలు అందుకుంటున్న సంస్తలకు సంబంధించి 2026, జూలై 15 నాటికి 14,449 సంస్థలకు సర్టిఫికెట్లు ఉన్నాయి. 22,498 సర్టిఫికెట్లు రద్దయ్యాయి. 15,212 సంస్థలకు చెందిన సర్టిఫికెట్ల గడు వు ముగిసింది. ఇలాంటి పరిస్థితుల మధ్య ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లును జేపీసీకి కేంద్రం పంపనుంది. అక్కడ ఈ కమిటీ బిల్లులోని అంశాల్ని పరిశీలిస్తుంది. తగిన సూచనలు చేస్తుంది. అనంతరం మార్పులు, చేర్పులకు అవకాశం ఉంది. తర్వాత ఈ బిల్లు మళ్లీ పార్లమెంట్ ముంగిటకు వస్తుంది.



## మీ తప్పులకు ఏఐని నిందిస్తే కుదరదు

# బ్యాంకులకు ఆర్బీఐ గవర్నర్ హెచ్చరిక



కృత్రిమ మేధ వినియోగంలో బ్యాంకులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని భారతీయ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టంచేశారు. 'ఏఐ' వ్యవస్థలు తీసుకునే నిర్ణయాలకు సంబంధించి పూర్తి జవాబుదారీతనం బ్యాంకులదేనని, పొరపాటు జరిగినప్పుడు ఏఐ మోడళ్లను నిందించడం ఆమోదయోగ్యం కాదని గట్టిగా హెచ్చరించారు. మంగళవారం ముంబైలో ఫిక్కీ, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన 'ఫైబాక్ 2026' సదస్సులో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏదైనా నిర్ణయం విషయంలో అంతిమ బాధ్యత బ్యాంకుదే తప్ప, సేవలు అందించిన వెండార్‌ది, అల్గారిథమ్‌ది కాదని మల్హోత్రా స్పష్టం చేశారు. 'ఈ నిర్ణయం తీసుకున్నది మోడల్ అని చెప్పడం సమర్థనీయం కాదు. రెగ్యులేటర్‌గా మేము కానీ, కస్టమర్లు కానీ ఇటువంటి సమాధానాలను ఎప్పటికీ అంగీకరించం' అని ఆయన తేల్చి చెప్పారు. మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయంగా కాకుండా దానికి అదనపు తోడ్పాటునిచ్చే సాధనంగా మాత్రమే ఏఐని వినియోగించుకోవాలని సూచించారు. ఏఐ అందించే సిఫార్సులను విశ్లేషించగలగడం, అవసరమైనప్పుడు జోక్యం చేసుకుని వాటిని సవరించగలగడం వంటి పటిష్టమైన మానవ పర్యవేక్షణ వ్యవస్థలో అంతర్భాగంగా ఉండాలని మల్హోత్రా నొక్కిచెప్పారు. ప్రతి బ్యాంకు బోర్డు ఆమోదించిన నిర్దిష్ట ఏఐ విధానాన్ని కలిగి ఉండాలని, థర్డ్-పార్టీల నుంచి సేవలు పొందినప్పటికీ ఫలితాలకు బ్యాంకులే జవాబుదారీగా ఉండాలని స్పష్టం చేశారు. కస్టమర్ సేవలను మెరుగుపరచడం, జీఎస్టీ ఫైలింగ్స్, డిజిటల్ ఫుట్‌ప్రింట్స్ వంటి డేటా ఆధారంగా రుణ సదుపాయాలను విస్తరించడం, మోసాలను గుర్తించడం వంటి అంశాల్లో ఏఐకి అపారమైన సామర్థ్యం ఉందని గవర్నర్ పేర్కొన్నారు. అదే సమయంలో మోడల్ పక్షపాతం, డేటా గోప్యత, సైబర్ భద్రతా ముప్పులపట్ల బ్యాంకులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఏఐ ద్వారా జరిగే మోసాలను అడ్డుకోవడానికి కూడా తిరిగి అదే ఏఐ సాంకేతికతను ఆయుధంగా వినియోగించుకోవాలని సూచించారు.

## త్వరలో చలామణిలోకి పాలిమర్ కరెన్సీ

### నోట్లు కేంద్రం గ్రీన్ సిగ్నల్



దేశంలో త్వరలో పాలిమర్ కరెన్సీ నోట్లు చెలామణిలోకి రానున్నాయి. రూ.10, రూ.20 విలువ కలిగిన పాలిమర్ నోట్లను క్షేత్రస్థాయి ప్రయోగాల కోసం జారీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వంఆమోదం తెలిపింది. ఒక్కో డినామినేషన్ లో వంద కోట్ల చొప్పున నోట్లను ప్రయోగాత్మకంగా జారీచేసే ప్రతిపాదనను ఆమోదించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేడు పార్లమెంటుకు వెల్లడించారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ సెంట్రల్ బోర్డు సిఫార్సు మేరకు 'ఆర్బీఐ చట్టం-1934' లోని సెక్షన్ 25 ప్రకారం ఈ ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపింది. ఈ క్షేత్రస్థాయి ప్రయోగాలు విజయవంతమైతే భవిష్యత్తులో ఈ రెండు విలువల్లోని పాలిమర్ నోట్లను క్రమబద్ధంగా జారీచేసే అవకాశం ఉంటుంది. అయితే ప్రస్తుతం చెలామణిలో ఉన్న కాగితపు నోట్ల స్థానంలో వీటిని తీసుకురావడం లేదని, వాటితో పాటే ఈ కొత్త నోట్లు కూడా అందుబాటులో ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే పాలిమర్ నోట్ల సేకరణ ప్రక్రియ ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని ఆర్బీఐ పేర్కొన్నది. అందువల్ల వీటిని ఎప్పుడు ప్రవేశపెడతారు.. దీనికి ఎంత ఖర్చవుతుందిఅనే విషయాలపై ఇప్పుడే కచ్చితమైన వివరాలు చెప్పలేమని తెలిపింది. అంతర్జాతీయంగా చూస్తే, కాగితపు నోట్లతో పోలిస్తే పాలిమర్ నోట్లు ఎక్కువ కాలం మన్నుతాయి. ఈ ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్

## సెన్సెక్స్ 388 పాయింట్లు పతనం



భారత స్టాక్ మార్కెట్ మంగళవారం నష్టాల్లో ముగిసింది. సోమవారం లాభాల్లో ముగిసినప్పటికీ.. మంగళవారం నష్టాల బాటలోనే సాగింది. మధ్యాహ్నం 3.30 గంటలకు ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 388 పాయింట్లు నష్టపోగా, నిఫ్టీ 112 పాయింట్లు నష్టపోయింది. ఉదయం ట్రేడింగ్ నష్టాల్లోనే ప్రారంభమైంది. సోమవారం నాటి ముగింపుతో పోలిస్తే ఉదయం సెన్సెక్స్ 320 పాయింట్లు తక్కువగా 78,204 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. నిఫ్టీ 94 పాయింట్ల నష్టంతో 24,490 వద్ద ప్రారంభమైంది. చివరకు బీఎస్ఈ సెన్సెక్స్ 388.19 పాయింట్ల (0.49 శాతం) నష్టంతో 78,154.25 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 112.10 పాయింట్లు (0.46 శాతం) నష్టంతో 24,471.70 వద్ద ముగిసింది. బ్రాడర్ మార్కెట్ మాత్రం మిశ్రమ ఫలితాల్ని సాధించింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 2.02 పాయింట్లు (0.01 శాతం) నష్టపోగా, బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 34.63 పాయింట్లు (0.38 శాతం) లాభాలు పొందింది. నిఫ్టీ ఎఫ్ఎంసీజీ 1.17 శాతం నష్టపోయింది. నిఫ్టీ రియాల్టీ 1 శాతం నష్టపోయింది. నిఫ్టీ ఫార్మా మాత్రం 1.02 శాతం లాభపడింది. బీఎస్ఈ సెన్సెక్స్ 30 ఇండెక్స్‌లో టైటాన్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, ఇన్ఫోసిస్, ఎటర్నల్ లాభపడ్డాయి. ఎటర్నల్ అత్యధికంగా 2.01 శాతం లాభపడింది. మరోవైపు భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, ఇండిగో, అల్ట్రాటెక్ సిమెంట్, యాక్సిస్ బ్యాంక్ సంస్థలు నష్టాల్లో ముగిశాయి.
ముఖ్యంగా అల్ట్రాటెక్ సిమెంట్ సంస్థ 2.75 శాతం నష్టపోయింది.

అంతర్జాతీయ పరిణా మాల నేపథ్యంలో క్రూడాయిల్ ధరలు పెరగడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీంతో ట్రేడింగ్ నష్టాల్లో ముగిసింది. డాలర్‌తో రూపాయి మారక విలువ మరింత బలపడింది. మంగళవారం 15 పైసలు తగ్గిన రూపాయి 95.43 వద్ద కొనసాగుతోంది.

ఉదయం 95.38 వద్ద ఓపెన్ కాగా, మధ్యలో 95.37కు చేరింది. చివరకు 95.43 వద్ద ముగిసింది. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 0.13 శాతం తగ్గి, 87.61 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# 1601 నంబరు సిరీస్




అవాంఛిత కాల్స్‌ను కట్టడి చేసే చర్యల్లో భాగంగా టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా (బీఎ?ఫఎ?సఐ), ప్రభుత్వరంగాలు కాకుండా ఇతర రంగాల సంస్థలు చేసే లావాదేవీ, సేవా సంబంధిత కాల్స్ కోసం ప్రత్యేకంగా 1601 నంబరు సిరసెను వాడాలని సోమవారం ఆదేశించింది. ఈ మేరకు తొలి దశలో యుటిలిటీస్ (వినియోగ సేవలు), కొరియర్, లాజిస్టిక్స్ రంగాల సంస్థల సర్వీస్, లావాదేవీ కాల్స్‌ను 1601 నంబరు సిరీస్ పరిధిలోకి తీసుకువస్తున్నట్టు తెలిపింది. అయితే ఈ సిరీస్‌ను ఏ సంస్థ కూడా ప్రచార సంబంధిత వాయిస్ కాల్స్ కోసం వాడరాదని స్పష్టం చేసింది. ప్రస్తుతం బీఎఫఎసఐ రంగంతోపాటు ప్రభుత్వ సంస్థల సర్వీసు, లావాదేవీ కాల్స్ కోసం 1600 సిరీస్ నంబర్లను కేటాయించారు. ఈ సంస్థల కమ్యూనికేషన్లు చాలా కీలకమైనవి, సున్నితమైనవి కావడంతో వాటికి సంబంధించిన ముఖ్యమైన లావాదేవీల కాల్స్ ఇతర రంగాల సేవా కాల్స్‌తో కలిసిపోకుండా ఉండాలన్న ఉద్దేశంతో ఇతర రంగాల కోసం ప్రత్యేకంగా 1601 సిర?సను జారీ చేసినట్టు ట్రాయ్ పేర్కొంది. బీఎఫఎసఐ సంస్థలు 1600 సిరసెను విస్తృతంగా వాడిన అనుభవం ఆధారంగా ఇతర రంగాలకు కూడా అదే తరహా నంబరింగ్ విధానాన్ని విస్తరించాలని ట్రాయ్ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో బీఎఫ్ఎసఐ, ప్రభుత్వ రంగాలు కాకుండా ఇతర రంగాల సంస్థలు చేసే కాల్స్ కోసం టెలికాం శాఖ కేటాయించిన 1601 సిరీస్‌ను దశల వారీగా అమలుకు శ్రీకారం చుట్టినట్టు ట్రాయ్ తెలిపింది.

# ఎలక్ట్రిక్ వెహికల్‌గా తిరిగి రానున్న టాటా నానో


## ఈసారి అదరగొట్టేస్తుందా



భారతీయ వాహన రంగంలో టాటా సంస్థ రూపొందించిన నానో కారు ఒక సంచలనం. అనుకున్నంత విజయం సాధించకపోయినా.. భారతీయులపై నానో కారు చూపిన ప్రభావాన్ని మర్చిపోలేం. సామాన్యుడికి కూడా తక్కువ ధరలోనే కారు (ఫోర్ వీలర్) అందించాలనే టాటా ప్రయత్నం మెచ్చుకోదగ్గదే. 2009లో మార్కెట్లోకి విడుదలైన ఈ కారు 2018లో నిలిచిపోయింది. ఎనిమిదేళ్ల క్రితం ఆగిపోయిన ఈ కారు ఇప్పుడు తిరిగి మార్కెట్లోకి రాబోతుందనే ప్రచారం జరుగుతోంది. అయితే, ఈసారి సరికొత్తగా. అదీ ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవీ)గా. త్వరలో టాటా నానో ఈవీ రాబోతుందనే ప్రచారం చాలాకాలంగా జరుగుతోంది. ప్రస్తుతం ఈవీల హవా నడుస్తోంది. టూ వీలర్స్, ఫోర్ వీలర్స్, హెవీ వెహికల్స్ కూడా ఈవీ మోడల్‌లో వస్తున్నాయి. ఈవీ కార్లకు మంచి డిమాండ్ ఉంటోంది. అందులోనూ టాటా నానో తరహా ఈవీ, కాంపాక్ట్ కార్లు కొనేందుకు వినియోగదారులు ఆసక్తి చూపిస్తున్నారు. చిన్నకార్లను కోరుకుంటున్నారు. అందువల్ల నానో ఈవీకి ఇదే మంచి టైమ్ అని మార్కెట్ వర్గాల అంచనా. దీనికి తగ్గట్లే నానో ఈవీని కంపెనీ రూపొందిస్తున్నట్లు సమాచారం. నానో ఈవీ అందుబాటులోకి వస్తే అనేక రకాలుగా ఉపయోగం ఉంటుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ కారు చిన్న సైజ్‌లో ఉంటుంది. దీంతో సిటీ రోడ్ల మీద సులభంగా తిరగడానికి వీలుంటుంది. అలాగే, తక్కువ స్పేస్‌లోనే ఈజీగా పార్క్ చేయొచ్చు. ఈవీ కాబట్టి, ఖర్చు తక్కువ. మెయింటెనెన్స్ ఛార్జీలు కూడా తగ్గుతాయి. దీంతో టూ వీలర్స్ నుంచి చాలా మంది ఈజీగా నానో ఈవీకి మారిపోతారు. అందులోనూ మొదటిసారి కార్ కొనాలనుకునేవారికి ఇది మంచి ఛాయిస్ అవుతుంది. రెండో చిన్న కార్ కొనేవారికి కూడా ఇది ఉపయోగంగా ఉంటుంది. అయితే, గతంలోలాగా తక్కువ ధర అనే కాన్సెప్ట్ మాత్రమే కాకుండా.. ఈసారి సేఫ్టీ, స్టైల్, ఫీచర్స్, డిజైన్ వంటి వాటికి ప్రాధాన్యం ఇస్తే బాగుంటుంది అనేది వాహనదారుల మాట. ప్రధానంగా మంచి సేఫ్టీ ఫీచర్స్ ఉండాలని వాహనదారులు కోరుతున్నారు. అలాగే, బెటర్ పెర్ఫామెన్స్, మంచి ఇంటీరియర్, లేటెస్ట్ స్మార్ట్ టెక్నాలజీ వంటివి యాడ్ చేస్తే నానోకు తిరుగుండదు. సైజ్, కాస్ట్ తక్కువగా ఉన్న పెర్ఫామెన్స్ విషయంలో మాత్రం వెనుకడుగు వేయొద్దని ప్రజల ఆలోచన. ఇందుకు అనుగుణంగా నానో ఈవీ వస్తే మంచి సక్సెస్ సాధించడం ఖాయం. ఇక, టాటా ఇప్పటికే ఈవీ కార్లలో దూసుకెళ్తోంది. టియాగో ఈవీ, పంచ్ ఈవీ, నెక్సాన్ ఈవీ తోపాటు కొన్ని ఎస్‌యూవీలను కూడా లాంఛ్ చేసింది.

ఇవన్నీ మంచి విజయం సాధించాయి. మరి టాటా నానో ఈవీ కూడా ఈ లిస్టులోకి వెళుతుందేమో చూడాలి. అయితే, నానో ఈవీపై టాటా సంస్థ ఇప్పటివరకు అధికారికంగా ప్రకటించలేదు.

## శాంసంగ్ నుంచి గెలాక్సీ ఎఫ్70 ప్రో 5జీ ఫోన్ విడుదల కీలక ఫీచర్లివే




శాంసంగ్ బ్రాండ్ నుంచి తాజాగా గెలాక్సీ ఎఫ్70 ప్రో 5జీ ఫోన్ విడుదలైంది. ఈ నెల 3న మార్కెట్లోకి విడుదలైంది. ఆగస్టు 8, శనివారం నుంచి ఈ ఫోన్ ఫ్లిప్‌కార్ట్, శాంసంగ్ ఆన్‌లైన్ స్టోర్‌తోపాటు, రిటైల్ స్టోర్లలో కూడా ఇది అందుబాటులో ఉంది. ఇప్పటికే మార్కెట్లో ఉన్న గెలాక్సీ ఎం47 ఫోన్‌కు ఇది అప్‌డేటెడ్ వెర్షన్. ఫుల్‌హెచ్‌డీం సూపర్ అమోలెడ్ డిస్‌ప్లే, పవర్‌ఫుల్ బ్యాటరీ వంటి ప్రధాన ఫీచర్లున్నాయి. ఆల్ఫా బ్లాక్, ఆరా గ్రీన్ కలర్స్‌లో లభ్యం. ధరలు వేరియెంట్‌ను బట్టి రూ.25,999, రూ.29,999, రూ.34,999. ఎక్స్ఛేంజ్ ఆఫర్లతోపాటు కొన్ని కార్డులపై డిస్కౌంట్ కూడా లభిస్తుంది. ఈ ఫోన్‌లోని కీలక ఫీచర్లివి. 6.7 అంగుళాల ఫుల్‌హెచ్‌డీం అమోలెడ్ డిస్‌ప్లే, 120 హెర్జ్ రిఫ్రెష్‌రేట్, స్నాప్‌డ్రాగన్ 6జెన్ 3 ప్రాసెసర్, యూఎఫ్ఎస్ 3.1, కార్నింగ్ గొరిల్లా విక్టస్ ం ప్రొటెక్షన్, ఆండ్రాయిడ్ 16 బేస్డ్ శాంసంగ్ వన్ యూఐ 8.5 యూజర్ ఇంటర్‌ఫేస్, ఆరేళ్లపాటు ఓఎస్ అప్‌డేట్స్, ఆరేళ్లపాటు సెక్యూరిటీ అప్‌డేట్స్, ట్రిపుల్ కెమెరా (50ఎంపీ ఓఐఎస్ మెయిన్ కెమెరాం 5 ఎంపీ అల్ట్రావైడ్ కెమెరాం 2 ఎంపీ మ్యాక్రో కెమెరా), 12 ఎంపీ హెచ్‌డీఆర్ సెల్ఫీ కెమెరా, 4కే వీడియో రికార్డింగ్ సపోర్ట్, 6,000 ఎంఏహెచ్ బ్యాటరీ, 45 వాట్స్ వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్, గూగుల్ జెమిని ఏఐ, ఐపీ 64, ఐపీ 67 రేటింగ్ వంటి ఫీచర్లున్నాయి. అడాప్టర్ విడిగా కొనుగోలు చేయాలి.

# రోజుకు రూ 8313 కోట్లు




ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సంపద గడిచిన ఏడాది కాలంలో ఏకంగా 31,950 కోట్ల డాలర్ల (రూ.30.35 లక్షల కోట్లు) మేర పుంజుకుంది. 2025 జూలైలో 40,560 కోట్ల డాలర్ల స్థాయిలో నమోదైన మస్క్ మొత్తం ఆస్తి విలువ.. ఈ జూలైలో 72,510 కోట్ల డాలర్లకు ఎగబాకింది. అంటే, ఈ ఏడాది కాలంలో ఆయన సంపద సగటున రోజుకు 87.5 కోట్ల డాలర్ల (సుమారు రూ.8,313 కోట్లు) పెరుగుతూ వచ్చింది. అమెరికన్ విద్యుత్ కార్ల కంపెనీ టెస్లా, సోషల్ మీడియా దిగ్గజం ఎక్స్ (గతంలో ట్విటర్), అంతరిక్ష రాకెట్ల తయారీ కంపెనీ స్పేస్‌ఎక్స్‌కు అధిపతి మస్క్. ఈ జూన్ 12న స్పేస్‌ఎక్స్ షేర్ల లిస్టింగ్‌తో ఆయన వ్యక్తిగత ఆస్తి విలువ లక్ష కోట్ల డాలర్లు దాటేసింది.

దాంతో ఆయన ప్రపంచంలో తొలి ట్రిలియనీర్‌గా అవరించారు. అయితే, స్పేస్‌ఎక్స్ షేర్ల ధరలో తీవ్ర ఒడుదుడుకులకు అనుగుణంగా మస్క్ నెట్‌వర్త్ కూడా గడిచిన కొన్ని రోజులుగా భారీ హెచ్చుతగ్గులకు లోనవుతూ వస్తోంది. బ్లూంబర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం.. గత వారాంతం నాటికి 81,700 కోట్ల డాలర్లుగా నమోదైంది.

TGTEL/25/A4111
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY



## ఐర్లాండ్‌తో మ్యాచ్‌లో రషీద్ ఆల్‌రౌండ్ షో

### వన్డే ప్రపంచకప్‌కు అర్హత సాధించిన ఆఫ్ఘన్ క్రికెట్ జట్టు



ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ జట్టు 2027 వన్డే ప్రపంచకప్ కు అర్హత సాధించింది. ఐర్లాండ్ తో జరిగిన రెండో వన్డే లో మూడు వికెట్ల తేడాతో విజయం సాధించి ఈ ఘనతను అందుకుంది. కెప్టెన్ రషీద్ ఖాన్ బంతితో, బ్యాట్‌తో అద్భుతంగా రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆఫ్ఘనిస్థాన్ 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. దక్షిణాఫ్రికా దేశాల్లో జరిగే ప్రపంచకప్ టోర్నమెంట్‌లలో వరుసగా నాలుగోసారి తన స్థానాన్ని ఖాయం చేసుకుంది.రెండో వన్డేలో తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ జట్టు 47 ఓవర్లలో 206 పరుగులకు ఆలౌటైంది. ఒక దశలో 128 పరుగులకే 8 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. అయితే తొమ్మిదో వికెట్‌కు గేవిన్ హోయ్ (36), జై మూంద్రా (31) రికార్డు స్థాయిలో 76 పరుగులు జోడించి జట్టుకు గౌరవప్రదమైన స్కోరును అందించారు. ఆఫ్ఘన్ బౌలర్లలో రషీద్ ఖాన్ మూడు వికెట్లు పడగొట్టాడు.

అనంతరం 207 పరుగుల లక్ష్యం తో బరిలోకి దిగిన ఆఫ్ఘనిస్థాన్‌కు ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ (71) అదిరిపోయే ఆరంభం ఇచ్చాడు.అయితే ఐర్లాండ్ యువ లెగ్ స్పిన్నర్ గేవిన్ హోయ్ (4/34) అద్భు తమైన బౌలింగ్‌తో ఆఫ్ఘనిస్థాన్‌ను దెబ్బతీశాడు. మధ్య ఓవర్లలో వరుసగా వికెట్లు పడటంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. ఈ క్లిష్ట సమయంలో కెప్టెన్ రషీద్ ఖాన్ (37 నాటౌట్) ఒత్తిడికి తలొగ్గకుండా నిలబడ్డాడు. కీలకమైన ఇన్నింగ్స్ ఆడి మరో 5 ఓవర్లు మిగిలి ఉండగానే జట్టును విజయతీరాలకు చేర్చాడు. దాంతో ఆఫ్ఘన్ సంబరాలు మిన్నంటాయి.

## ఫీల్డింగ్‌లో కోహ్లీ ఎనర్జీ వేరే లెవల్ ఇప్పటికీ

### టీమిండియాపై ఆ ప్రభావం టి.దిలీప్




భారత స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీపై మాజీ ఫీల్డింగ్ కోచ్ టి.దిలీప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అతడు ఫీల్డింగ్‌లో చూపించే ఎనర్జీ అద్భుతమని కొనియాడాడు. విరాట్ ప్రభావం జట్టులోని మిగతా ప్లేయర్లపైనా పడుతుందని వెల్లడించాడు. ప్రాక్టీస్‌లో చూపించే ఉత్సాహాన్నే.. మ్యాచ్‌లోనూ ప్రదర్శిస్తాడని తెలిపాడు. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ ఫీల్డింగ్ గురించి దిలీప్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు.'విరాట్ కోహ్లీ విషయానికి వస్తే.. ఫీల్డింగ్ విషయంలో రాజీ పడడు. పవర్ ప్లేలో కవర్స్, షార్ట్ మిడ్ వికెట్ వంటి స్థానాల్లో అతడి రిఫ్లెక్సులు, డైవ్స్, బంతిని ఆపే విధానం అద్భుతంగా ఉంటుంది. బంతి తన వైపు రానప్పుడు కూడా అతడి ఫీల్డింగ్ ప్రయత్నాలు ఆగవు. నాన్‌స్ట్రైకర్ వైపు పరుగెత్తి త్రో అందుకుని వికెట్ కీపర్‌కు బంతిని అందిస్తుంటాడు. విరాట్ ఇప్పటికే టెస్టు, టీ20లకు వీడ్కోలు చెప్పేశాడు. కెరీర్‌లో ఈ దశలోనూ చివరి ఓవర్లలో లాంగ్ ఆన్‌లో ఫీల్డింగ్ చేస్తాడు. అక్కడి నుంచి పరుగెత్తుకొస్తాడు. అతడి తీవ్రత పక్కనున్న వారికీ అంటుకుంటుంది. విరాట్ ప్రాక్టీస్‌లో ఎలా ఉంటాడో.. మ్యాచ్‌లోనూ అలాగే ఉంటా డు. అతడితో కలిసి ఫీల్డింగ్ చేసే మిగతా ఆటగాళ్లు కూడా తమ స్థాయిని మరింత పెంచుకుంటారు. జట్టుపై అతడి ప్రభావం ఇప్పటికీ ఉంది' అని దిలీప్ వివరించాడు.2021 నవంబర్‌లో టీమిండియా సహాయక బృందంలో చేరిన దిలీప్.. ఇటీవలే ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతల నుంచి తప్పుకున్నాడు.

అతడి హయాంలో భారత్ 2024, 2026 టీ20 ప్రపంచకప్‌లతో పాటు 2025 ఛాంపియన్స్ ట్రోఫీ, 2023, 2025 ఆసియా కప్ టైటిళ్లు సాధించింది. 2023 వన్డే ప్రపంచకప్, ప్రపంచ టెస్టు ఛాంపి యన్‌షిప్‌లో భారత్ రన్నరప్‌గా నిలి చింది. జింబాబ్వే పర్యటన అనంతరం దిలీప్ కాం ట్రాక్ట్‌ను బీసీసీఐ పొడిగించలేదు.

అతడి స్థాన ంలో భారత మాజీ క్రికెటర్ శుభదీప్ ఘోష్ ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే.

## వన్డే ప్రపంచ కప్ 2027 వెస్టిండీస్‌కు షాక్

### డైరెక్ట్ క్వాలిఫికేషన్ మిస్



ఒకప్పుడు ప్రపంచ క్రికెట్‌ను శాసించిన వెస్టిండీస్ జట్టుకు మరో ఎదురుదెబ్బ తగిలింది. వన్డే ప్రపంచ కప్ 2027కు నేరుగా అర్హత సాధించే అవకాశాన్ని ఆ జట్టు కోల్పోయింది. సెప్టెంబర్ 30 నాటికి ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్-8లో నిలిచే జట్లకు నేరుగా ప్రపంచ కప్ బెర్త్ దక్కనుంది. ఆతిథ్య దేశాలు దక్షిణాఫ్రికా, జింబాబ్వేతో కలిపి మొత్తం 10 జట్లు నేరుగా అర్హత సాధించనున్నాయి. తాజాగా ఐర్లాండ్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో అఫ్గానిస్థాన్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. దీంతో ఆ జట్టు టాప్-8లోకి దూసుకొచ్చింది. ఆస్ట్రేలియా, భారత్, న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక, ఇంగ్లండ్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌తో పాటు ఆతిథ్య జట్లు దక్షిణాఫ్రికా, జింబాబ్వే వన్డే ప్రపంచ కప్‌నకు నేరుగా అర్హత సాధించాయి. వెస్టిండీస్ ఇంకా భారత్‌తో రెండు వన్డేలు ఆడాల్సి ఉంది. వాటిలో రెండింటినీ గెలిచినా.. అఫ్గానిస్థాన్‌ను వెనక్కి నెట్టి టాప్-10లోకి వచ్చే అవకాశం లేదు.

**క్వాలిఫయర్ ద్వారా..**

వన్డే ప్రపంచ కప్ 2027లో చోటు దక్కించుకోవడం కోసం వెస్టిండీస్ జట్టు.. ఐసీసీ వరల్డ్ కప్ క్వాలిఫయర్ టోర్నీలో ఆడాల్సి ఉంటుంది.

ఇందులో ఐర్లాండ్‌తో పాటు క్రికె ట్ వరల్డ్ కప్ లీగ్-2లో మెరుగైన ప్రదర్శన చేసిన జట్లు, క్వాలిఫయర్ ప్లే ఆఫ్స్ నుంచి వచ్చిన జట్లు పాల్గొంటాయి. క్వాలిఫయర్‌లో విజేతగా నిలిస్తే వెస్టిండీస్ నేరుగా ప్రపంచ కప్‌కు అర్హత సాధిస్తుంది. ఒకవేళ రెండు, మూడు లేదా నాలుగో స్థానాల్లో నిలిస్తే 'సూప ర్ సిరీస్' ప్లే ఆఫ్‌లో ఆడే అవకాశం ఉంటు ంది. ఆ దశలో విజేతగా నిలిచిన జట్టుకు ప్రపంచ పరిస్థితి ఏర్పడింది.

# ఫిట్ సర్ఫా హిట్ అవుతాడా

ముంబై నుంచి ఎంతో మంది ప్రతిభావంతులైన క్రికెటర్లు భారత జట్టులోకి వచ్చారు. ఇప్పటికీ వస్తూనే ఉన్నారు. వారిలో సర్ఫరాజ్ ఖాన్‌ఎంతో ప్రత్యేకం. టన్నుల కొద్దీ టాలెంట్ ఉన్న సర్ఫా దేశవాళీ క్రికెట్‌లో ఎన్నో సీజన్ల పాటు పరుగుల మోత మోగించి.. చాలా ఏండ్ల ఎదురుచూపుల తర్వాత 2024లో టెస్టు అరంగేట్రం చేశాడు. తొలి టెస్టులోనే రెండు అర్ధ శతకాలు.. నాలుగో మ్యాచ్‌లోనే అద్భుత శతకంతో తన రాకను ఘనంగా చాటుకున్నాడు. కానీ, అంతే వేగంగా జట్టుకు దూరమైన సర్ఫరాజ్ 19 నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత మళ్లీ జాతీయ జట్టులోకి వచ్చాడు.శ్రీలంకతో ఈ నెల 15 నుంచి గాలే వేదికగా మొదలయ్యే రెండు టెస్టుల సిరీస్ కోసం భారత జట్టులో చోటు దక్కించుకున్నాడు. కాలి బొటనవేలి గాయంతో సిరీస్ మొత్తానికి దూరమైన సాయి సుదర్శన్ స్థానంలో సెలెక్షన్ కమిటీ సర్ఫరాజ్‌ను ఎంపిక చేసింది. దాంతో 2024 నవంబర్‌లో న్యూజిలాండ్‌తో తన ఆరో టెస్టు ఆడిన సర్ఫరాజ్..మళ్లీ జాతీయ జట్టులోకి పునరాగమనం చేశాడు. 'నేను జట్టులో ఇమడకపోవచ్చు.. కానీ నా శక్తిమేరకు పోరాడుతా 'అని కొన్ని రోజుల క్రితమే సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన సర్ఫరాజ్, అనుకున్నది సాధించి చూపించాడు. అయితే, గత 19 నెలల కాలం సర్ఫరాజ్ కెరీర్, జీవితం ఎన్నో మలుపులు తిరిగింది.

**అందరూ ఫెయిల్.. బలైంది ఒక్కడే**

నిజానికి సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్ భారత్‌కు ఓ చేదు జ్ఞాపకం. రోహిత్ శర్మ కెప్టెన్సీలోని నాటి జట్టు మూడు టెస్టుల్లోనూ ఓడి 0-3తో వైట్‌వాష్ అయి విమర్శలపాలైంది. నాడు జట్టులోని మిగతా ఆటగాళ్లూ ఫెయిలైనా.. బలైంది 28 ఏండ్ల సర్ఫరాజ్ మాత్రమే. ఆస్ట్రేలియాలో బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో జట్టులో ఉన్నా.. తనకు బరిలోకి దిగే చాన్స్ ఇవ్వలేదు. పైగా, డ్రెస్సింగ్ రూమ్ అంతర్గత సమాచారాన్ని మీడియాకు లీక్ చేస్తున్నాడని విమర్శలు ఎదుర్కొన్నాడు.





టీమ్ మేనేజ్‌మెంట్, సెలెక్టర్లు అతడిపై నమ్మకం కోల్పోయారని.. తిరిగి జట్టులోకి తీసుకోవడం ఇక కష్టమేనన్న అభిప్రాయాలూ వ్యక్తమయ్యాయి. కానీ, ఇవేవీ పట్టించుకోకుండా సర్ఫా తన ఆటపైనే ఫోకస్ పెట్టాడు. భారత్-ఏ జట్టుతో కలిసి యూకే పర్యటనకు వెళ్లిన అతను ఇంగ్లండ్ లయన్స్‌లో అనధికార టెస్టులో 92 పరుగులు చేశాడు. బెకింగ్‌హామ్‌లో జరిగిన ఇంట్రాస్క్వాడ్ (భారత్ ఇ భారత్-ఏ) మ్యాచ్‌లో శతకం కొట్టాడు. అయినా సెలెక్షన్ కమిటీ తనపై శీతకన్నే వేసింది. స్వదేశంలో దక్షిణాఫ్రికాతో గువాహతిలో జరిగిన రెండో టెస్టుకు ముందు టీమ్ మేనేజ్‌మెంట్ అతని గురించి వాకబు చేసినా సెలెక్టర్లు మాత్రం పట్టించుకోలేదు.

**పిచ్‌లను అద్దెకు తీసుకొని మరీ ప్రాక్టీస్**

సెలెక్టర్లు విస్మరిస్తున్నారని తెలిసినా సర్ఫరాజ్ తన పనిపైనే ఫోకస్ పెట్టాడు. ముఖ్యంగా తనను చూడగానే ప్రతికూల భావన కలిగే ఖైద్దెన దేహాన్ని కరిగించే పనిలో పడ్డాడు. తన ఆటతీరుతో పాటు ఫిట్‌నెస్‌లోనూ ఊహించని మార్పులు తీసుకొచ్చాడు. ఆహార అలవాట్లను మార్చుకుని దాదాపు 17 కిలోల బరువు తగ్గాడు. తండ్రి, కోచ్ నౌషద్ మార్గనిర్దేశంలో తీవ్రంగా శ్రమించాడు.ముంబై కుర్లాలోని ఎంసీఏ ఇండోర్ నెట్స్‌తో పాటు ప్రైవేట్ మైదానాల్లో ఎర్రమట్టి పిచ్‌లను అద్దెకు తీసుకుని, స్పిన్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు గంటల తరబడి సాధన చేశాడు. ముంబైలో వర్షాలు కురుస్తున్న సమయంలో సమయాన్ని వృథా చేయకుండా కశ్మీర్‌లోని షేర్-ఎ-కశ్మీర్ స్టేడియానికి వెళ్లాడు. అక్కడ స్థానిక బౌలర్లు, రాష్ట్ర స్థాయి ఆటగాళ్లతో రోజులు తరబడి నెట్ ప్రాక్టీస్ చేశాడు. మధ్యలో గాయం అయినా కోలుకొని 2025-26 రంజీ సీజన్‌లో 9 ఇన్నింగ్స్‌ల్లో 53.62 సగటుతో 429 పరుగులు సాధించాడు. అయినా లంక టూర్‌కు సెలెక్టర్లు ముందుగా అతడిని పట్టించుకోలేదు.

**అదృష్టం తోడై..**

'చీకటి పోయాక సూర్యుడు తప్పక ఉదయిస్తాడు.. కష్టపడే తత్వానికి ఎప్పటికైనా అదృష్టం తోడవుతుంది' అని తండ్రి నౌషద్ కవిత చెప్పినట్టు.. సుదర్శన్ గాయం రూపంలో సర్ఫాకు కొంత అదృష్టం తోడైంది. సుదర్శన్ దూరమవ్వడంతో సెలెక్టర్ల ముందు రుతురాజ్ గైక్వాడ్, షేక్ రషీద్ పేర్లు కూడా పరిశీలనకు వచ్చాయి. అయితే లంకలోని గాలే, కొలంబో పిచ్‌లపై స్పిన్ బౌలింగ్ ప్రధాన పాత్ర పోషించనుంది. ప్రస్తుత భారత జట్టులో కెప్టెన్ శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్ తర్వాత స్పిన్‌ను అత్యంత సమర్థవంతంగా ఆడే బ్యాటర్ సర్ఫానే కావడం అతడికి కలిసొచ్చింది. మరోవైపు బ్యాకప్ వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ ఇటీవల స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో వరుసగా విఫలమవుతున్నాడు.

లంక ఎలెవన్‌తో వామప్ మ్యాచ్‌లోనూ జురెల్ ఆఫ్ స్పిన్నర్ బౌలింగ్‌లోనే ఔటయ్యాడు. ఈ నేపథ్యంలో స్వీప్, రివర్స్ స్వీప్ షాట్లలో మంచి ప్రావీణ్యం ఉన్న సర్ఫరాజ్‌ను సెలెక్టర్లు ఈసారి కాదనలేకపోయారు. సుదర్శన్ స్థానంలో మూడో నంబర్‌లో వామప్ మ్యాచ్ సెంచరీ హీరో దేవదత్ పడిక్కల్‌కు తుది జట్టులో చోటు ఖాయమైనా.. మిడిలార్డర్‌లో సర్ఫాకు చాన్స్ రావొచ్చు. తన దూకుడైన బ్యాటింగ్‌తో లంక స్పిన్నర్లకు కౌంటర్ ఇచ్చేందుకు సర్ఫరాజ్ సిద్ధమయ్యాడు. 28 ఏండ్ల వయసులో ఎంతో కష్టపడి సాధించుకున్న ఈ రెండో అవకాశాన్ని ఈసారి చేజార్చుకోకూడదని పట్టుదలతో ఉన్నాడు.

**జోరుగా ప్రాక్టీస్**

టీమిండియా నుంచి పిలుపు అందుకోవడమే ఆలస్యం సర్ఫరాజ్ జట్టులో చేరాడు. ఆదివారం సాయంత్రం సెలెక్టర్ల నుంచి సమాచారం అందిన వెంటనే ఈ ముంబైకర్ విమానం ఎక్కి కొలంబో చేరాడు. ఏమాత్రం సమయం వృథా చేయకుండా సోమవారం ఉదయమే పూర్తి స్థాయి ప్రాక్టీస్‌లో పాల్గొన్నాడు. వామప్, రన్నింగ్ డ్రిల్స్ తర్వాత ఫీల్డింగ్ కోచ్ సుభదీప్ అతనితో కొంతసేపు ఫీల్డింగ్ సాధన చేయించాడు. అనంతరం నెట్స్‌కు వెళ్లిన సర్ఫా బ్యాటింగ్ కోచ్ సితాన్షు పర్యవేక్షణలో రెండున్నర గంటల పాటు త్రో డౌన్స్ ఎదుర్కొన్నాడు. మరోవైపు లంక ఎలెవన్‌తో వామప్ ఆడిన ఎన్‌సీసీ మైదానం మెయిన్ వికెట్‌పై టీమిండియా ప్రధాన బ్యాటర్లంతా ప్రాక్టీస్ చేశారు. గాలె టెస్టులో స్పిన్ సవాల్ ఎదురవనున్న నేపథ్యంలో మూడు రోజుల మ్యాచ్ తర్వాత పగుళ్లు ఏర్పడిన ఎన్‌సీసీ పిచ్‌పై స్పిన్నర్లను ఎదుర్కొన్నారు.

చివర్లో సర్ఫరాజ్, జడేజా కూడా సెంటర్ పిచ్‌పై సాధన చేశారు.

## నా హక్కుల కోసం పోరాడాను

### అదే నేను చేసిన తప్పు హర్భజన్ సింగ్





టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ తన కెరీర్ తొలినాళ్లలో ఎదురైన ఓ చేదు అనుభవాన్ని గుర్తు చేసుకున్నాడు. 2000లో బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) నుంచి తనను బయటకు పంపడానికి దారితీసిన ఘటనపై తాజాగా స్పందించాడు. ఎన్‌సీఏలో శిక్షణ పొందిన తొలి బ్యాచ్ ఆటగాళ్లలో హర్భజన్ కూడా ఉన్నాడు. బీసీసీఐలో తమ మాటకు ఎదురు చెప్పేవారిని సహించలేని కొందరు ఉండేవారని భజ్జీ ఆరోపించాడు. డైట్ చార్ట్‌ను అనుగుణంగా ఆహారం అందించకపోవడంతో ప్రశ్నించానని.. అందుకే తనను ఎన్‌సీఏ నుంచి పంపించేశారని వెల్లడించాడు. 1998లో అంతర్జాతీయ క్రికెట్ అరంగేట్రం చేసిన భజ్జీ.. అతడి కెరీర్‌లో 600 వికెట్లు తీశాడు. 2016లో క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. తాజాగా భజ్జీ ఓ ఇంటర్వ్యూలో నాటి రోజుల గురించి మాటాడాడు.'అప్పట్లో ఎన్‌సీఏలో ఆటగాళ్ల కోసం ప్రత్యేక డైట్ చార్ట్ ఏర్పాటు చేశారు. అయితే అందుకు అనుగుణంగా ఆహారం అందించేవారు కాదు. అక్కడి ఆహారం కూడా సరిగ్గా ఉండేది కాదు. డైట్ చార్ట్ ప్రకారం భోజనం పెట్టాలని పలుమార్లు ఫిర్యాదు చేసి నా పరిస్థితుల్లో మార్పు రాలేదు. దీంతో ఒకరోజు బాగా కోపమొచ్చింది. వెంటనే వెళ్లి ఆ డైట్ చార్ట్ చించేశా. నేను చేసిన ఏకైక తప్పు అదే. దీంతో నన్ను ఎన్‌సీఏ నుంచి బయటకు పంపించేశారు.

నేను నా హక్కుల కోసం పోరాడా. నేను ప్రశ్నించకపోతే ఇప్ప టికీ అదే డైట్ చార్ట్ ఉండేది. అదే ప్లాన్ కొన సాగేది. నేను ప్రశ్నించినందుకే నాపై చర్యలు తీసుకున్నారు. డైట్ ప్లాన్ మాత్రం మారింది. నన్ను బయ టకు పంపడం వేరే విషయం. కానీ ఇందులో నా తప్పేమీ కాదు. ప్రశ్నించడం నా హక్కు. నా హక్కుల కోసం నేను పోరాడాను' అని హర్భజన్ స్పష్టం చేశాడు.

## సిరాజ్ కాదు భారత జట్టు అస్త్రం ఆ కుర్రాడే

వామప్ మ్యాచ్‌లో గెలుపొందిన భారత జట్టు టెస్టు సిరీస్‌కు సిద్ధమవుతోంది. శ్రీలంక ఎలెవన్ బ్యాటర్ల ముందు తేలిపోయిన మన బౌలర్లు ఏ మేరకు రాణిస్తున్నారు అనేది ప్రశ్నార్థకంగా మారింది. మరో నాలుగు రోజుల్లో గాలేలో మ్యాచ్ ఉండడంతో... లంక బ్యాటర్లను నిలువరించే పేసర్ ఎవరు? అనేది ఆసక్తి రేపుతోంది. ఈ నేపథ్యంలో శ్రీలంక దిగ్గజం పర్వేజ్ మొహరూఫ్ తమ ఆటగాళ్లకు టీమిండియాలోని పొడగరి పేసర్ నుంచి ముప్పు ఉందని తెలిపాడు. టెస్టు సిరీస్‌లో ఆ కొత్త బౌలరే శుభ్‌మన్ గిల్ సేనకు ప్రధాన అస్త్రం అవుతాడని మహరూఫ్ పేర్కొన్నాడు. టెస్టు సిరీస్‌లో ఓవైపు గాయాలు.. మరోవైపు శ్రీలంక ఎలెవన్‌పై భారీగా పరుగులిచ్చుకున్న బౌలర్లు.. భారత జట్టుకు సవాల్‌గా



మారనున్నాయి. ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా గైర్హాజరీలో సిరాజ్ నేతృత్వంలోని టీమిండియా బౌలింగ్ దళం ఏమేర రాణిస్తుంది అనేది చూడాలి. అయితే.. అరంగేట్రం నుంచి ఆకట్టుకుంటున్న గుర్నూర్ బ్రార్ టీమిండియా తరపుముక్క అవుతాడని శ్రీలంక వెటరన్ పర్వేజ్ మహరూఫ్ అన్నాడు.

## ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్

### పావురాలు కోతుల బెడదకు చెక్ పెట్టేలా

భారత్ వేదికగా జరగనున్న ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ కోసం నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఆగస్టు 17 నుంచి 23 వరకు ఢిల్లీలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఈ పోటీలు జరగనున్నాయి. ఈ ఏడాది జనవరిలో జరిగిన ఇండియా ఓపెన్ లో పావురాల కారణంగా మ్యాచ్‌కు రెండు సార్లు అంతరాయం ఏర్పడటంతో.. ఈసారి అలాంటి పరిస్థితులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. స్టేడియంలోని వెంట్లను మూసివేయడంతో పాటు చెక్క తలుపుల స్థానంలో డబుల్ డోర్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. పక్షులు లోపలికి రాకుండా అమెరికా నుంచి తెప్పించిన విష రహిత జెల్‌ను ఉపయోగిస్తున్నారు. అలాగే వేట పక్షుల అరుపులను అనుక రించే ప్రత్యేక యంత్రాలను కూడా ఏర్పాటు చేశారు. కోతులు, వీధి కుక్కల బెడదను నివారించేందుకు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌తో అధికారులు సమన్వయం చేస్తున్నారు.స్టేడియం పైకప్పు మరమ్మతులతో పాటు లీకేజీలను సరిచేశారు. పలు ఎక్స్‌పాన్షన్ జాయింట్లకు మరమ్మతులు చేశారు. కొత్త కుర్చీలు ఏర్పాటు చేయడంతో పాటు పాతవాటికి పాలిష్ చేసి భవనాలకు రంగులు వేశారు. స్టేడియం ఎదురుగా ఉన్న సరస్సును సైతం అభివృద్ధి చేస్తున్నారు. అయితే ఈ ఏర్పాట్లపై భారత స్టార్ షట్లర్ పీవీ సింధు ఎక్స్ వేదికగా స్పందించింది.'ఈ పరిష్కారం వెంటే నవ్వు రావొచ్చు. కానీ చేస్తున్న ప్రయ త్నాన్ని మాత్రం మెచ్చుకోవాలి. ప్రపంచాన్ని ఆహ్వానించేందుకు ఎంతోమంది తెర వెనుక పనిచేస్తున్నారు. మా పరిష్కారాలన్నీ సంప్ర దాయబద్ధమైనవి. మా ఆతిథ్యం, స్ఫూర్తి కూడా అంతే ప్రత్యేకం' అంటూ ఎక్స్‌లో పోస్టు చేసింది. ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య కూడా స్టేడియంలో చేపట్టిన ఏర్పాట్లపై సంతృ ప్తి వ్యక్తం చేసినట్లు అధికారులు తెలిపారు.




## మెస్సీ కీలక నిర్ణయం ఫుట్‌బాల్‌కు

### బ్రేకిచ్చిన దిగ్గజం.

ఫిఫా వరల్డ్‌కప్‌లో మెరిసిన మెస్సీ లియోనల్ మెస్సీ తన తండ్రి జార్జ్ మెస్సీ మరణంతో విషాదంలో కూరుకుపోయాడు. తాను ప్రపంచం గర్వించదగ్గ ఫుట్‌బాలర్ అవ్వడానికి కారణమైన తండ్రి ఇక లేరనే వార్తను జీర్ణించుకోలేకపోతున్న మెస్సీ.. కొన్నిరోజులు ఆటకు విరామం ప్రకటించాడు. అయితే.. అతడు మళ్లీ పునరాగమనం ఎప్పుడు చేస్తాడు అనేది తెలియాల్సి ఉంది.ఫిఫా వరల్డ్‌కప్ ఫైనల్లో ఓటమి నుంచి తేరుకోకముందే తండ్రి జార్జ్ మెస్సీ మరణంతో కుంగిపోయాడు లియోనల్ మెస్సీ. గుండెపోటుతో జార్జ్ 68 ఏళ్లకే కన్నుమూయడం సాకర్ దిగ్గజాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. తండ్రి అంత్యక్రియల కోసం అర్జెంటీనా చేరుకున్న మెస్సీ.. తండ్రి జ్ఞాపకార్థం నిర్వహించే తదనంతర కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది. దాంతో, కొన్ని రోజులు ఆటపై దృష్టి పెట్టే పరిస్థితి లేకపోవడంతో మెస్సీ విరామం ప్రకటించాడు. కొన్ని రోజులు మెస్సీ మైదానంలో దిగడు అని స్పానిష్ వార్తపత్రిక మర్కా వెల్లడించింది.



తండ్రి మరణవార్త తెలియగానే తమ సొంత పట్టణం రొసారియాకు ప్రైవేట్ విమానంలో వెళ్లాడు మెస్సీ. ఈ వారంలో జార్జ్ అంత్యక్రియలు నిర్వహించనున్నారు. దాంతో.. ఇంటర్ మియామి క్లబ్ యాజమాన్యం మెస్సీకి కావాల్సినన్ని రోజులు సెలవులు మంజూరు చేసింది. అతడు తిరిగి స్క్వాడ్‌లో చేరాలనుకునేంత వరకూ అర్జెంటీనాలోనే ఉండేందుకు అనుమతిచ్చింది ఇంటర్ మియామి.

# రాహుల్ సిప్లిగంజ్‌పై కేసు విశాఖలో 12 మందిపై
## ఎఫ్ఐఆర్ యువతి సంచలన ఆరోపణలు

టాలీవుడ్ ప్రముఖ ప్లేబ్యాక్ సింగర్, బిగ్‌బాస్ తెలుగు సీజన్ 3 విజేత రాహుల్ సిప్లిగంజ్ మరోసారి వార్తల్లో నిలిచారు. 'నాటు నాటు' పాటతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఆయన.. తాజాగా ఓ వివాదంలో చిక్కుకున్నారు. విశాఖపట్నంలో ఓ యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాహుల్ సిప్లిగంజ్‌తో పాటు మరో 11 మందిపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం. విశాఖలోని ఎంవీపీ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసులో యువతి పలు తీవ్రమైన ఆరోపణలు చేసినట్లు తెలుస్తోంది. అనంతరం ఈ కేసును మహిళా పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసినట్లు సమాచారం. యువతి ఫిర్యాదు ప్రకారం.. కర్పూరపు రాహుల్ రెడ్డి అనే వ్యక్తి తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం



చేశాడని ఆరోపించింది. అంతేకాకుండా తన వ్యక్తిగత ఫొటోలు, వీడియోలను ఉపయోగించి బ్లాక్‌మెయిల్ చేశాడని పేర్కొంది. ఈ వ్యవహారంలో రాహుల్ సిప్లిగంజ్ కూడా తన వద్దకు వచ్చారని యువతి ఆరోపించినట్లు తెలుస్తోంది. రాహుల్ రెడ్డికి బంధువుగా తనను పరిచయం చేసుకుని బెదిరింపులకు పాల్పడ్డారని, తనతో బలవంతంగా వీడియో స్టేట్‌మెంట్లు ఇప్పించారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. అంతేకాకుండా తన వ్యక్తిగత ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ తన పరువుకు భంగం కలిగించారని కూడా యువతి ఆరోపించినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో రాహుల్ సిప్లిగంజ్‌తో కలిపి మొత్తం 12 మందిపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం. మధ్యవర్తిత్వం చేసిన కొందరు వ్యక్తులు, జర్నలిస్టులు, హైకోర్టు న్యాయవాది గీతా ప్రసన్న చందన పేర్లు కూడా కేసులో ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తంగా 16 మందిపై కేసు నమోదైనట్లు సమాచారం.

యువతి ఫిర్యాదు ఆధారంగా బెదిరింపులు, సైబర్ వేధింపులు తదితర ఆరోపణలకు సంబంధించిన కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. తొలుత ఎంవీపీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనప్పటికీ.. అనంతరం దర్యాప్తు కోసం ఎండాడ మహిళా పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసినట్లు సమాచారం. ఈ కేసు ప్రస్తుతం విచారణ దశలో ఉంది. యువతి చేసిన ఆరోపణలు దర్యాప్తులో ఎంతవరకు నిజమన్నది పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. మరోవైపు రాహుల్ సిప్లిగంజ్‌పై వచ్చిన ఆరోపణలపై ఆయన నుంచి గానీ, ఆయన కుటుంబ సభ్యుల నుంచి గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన వెలువడలేదు.

## మా సినిమాకి శబరిమలతో సంబంధం లేదు
### ఇరుముడి పై క్లారిటీ ఇచ్చిన దర్శకుడు

మాస్ మహారాజా రవితేజ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వంలో ఫ్యామిలీ అండ్ డివోషనల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాపై టాలీవుడ్‌లో భారీ అంచనాలున్నాయి. అయితే ఇటీవల విడుదలైన టీజర్ మరియు పాటల్లో రవితేజ అయ్యప్ప మాలలో కనిపించడంతో, ఈ కథ పూర్తిగా శబరిమల యాత్ర నేపథ్యంలో సాగుతుందని సోషల్ మీడియాలో రకరకాల ప్రచారాలు జరిగాయి. అయితే తాజాగా ఈ రూమర్లపై దర్శకుడు స్పష్టత నిచ్చారు. ఈ చిత్రానికి శబరిమలతో ఎలాంటి లింక్ లేదని దర్శకుడు శివ నిర్వాణ స్పష్టం చేశారు. సినిమాలో హీరో జీవితంలో 41 రోజుల అయ్యప్ప దీక్ష కేవలం ఒక భాగం మాత్రమే అని ఆయన తెలిపారు. నిత్య జీవితంలో వ్యసనాలు ఉన్న ఒక వ్యక్తి అనుకోని పరిస్థితుల్లో ఈ దీక్ష తీసుకోవాల్సి వస్తే.. ఆ తర్వాత అతడు మందు, ఇతర వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాల్సి వస్తుందని, అక్కడే కథలో అసలైన సంఘర్షణ



మొదలవుతుందని ఆయన వివరించారు. కథకు అత్యంత కఠినమైన నియమాలు అవసరం కాబట్టే తాను అయ్యప్ప దీక్ష నేపథ్యాన్ని ఎంచుకున్నట్లు స్పష్టం చేశారు. ఈ 41 రోజుల దీక్షా కాలమే సినిమాకు స్క్రీన్‌ప్లే పరంగా ప్రధాన బలంగా మారుతుందని, దీక్షకు ముందు, ఆ సమయంలో జరిగే నాటకీయ పరిణామాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటాయని శివ నిర్వాణ తెలిపారు. ఈ చిత్రం ఆగస్టు 21న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## రాంచీలో విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్
### ఈ అణచివేత ఇకపై చెల్లదంటూ ప్రకాష్ రాజ్ ఆగ్రహం



జార్ఖండ్‌లో పోటీ పరీక్షల అవకతవకలు, పేపర్ లీకేజీలపై విద్యార్థులు చేపట్టిన నిరసనలు ఉద్రిక్తతకు దారితీశాయి. రాంచీలో జార్ఖండ్ అసెంబ్లీని ముట్టడించడానికి యత్నించిన జేపీఎస్సీ–జేఎస్ఎస్‌సీ అభ్యర్థుల పై పోలీసులు తీవ్రంగా బలప్రయోగం చేశారు. లాఠీచార్జ్‌తో పాటు టియర్ గ్యాస్, వాటర్ కెనాన్లను ప్రయోగించి ఆందోళన కారులను చెదరగొట్టారు. అయితే ఈ దారుణ ఘటనపై ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేస్తున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఆయన ఘాటుగా స్పందించారు. "ఎందుకు.. ఎందు కు.. ఎం దుకు? ఈ పాశవిక అణచివేత ఇకపై ఎప్పటికీ పనిచేయదు.. ఇది కేవలం అహంకారంతో కూడిన ప్రభుత్వాన్ని కిందకు దించుతుంది" అంటూ ప్రకాష్ రాజ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పరీక్షల్లో జరిగిన అక్ర మాలపై సమగ్ర విచారణ జరిపించాలని, సీబీఐ దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు సోమవారం సాయంత్రం మూడోసారి అసెంబ్లీ వైపు శాంతియుతంగా మార్చ్ నిర్వహించారు. అయినప్పటికీ పోలీసులు నిర్దాక్షిణ్యంగా వ్యవహరించడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జేపీఎస్సీ–జేఎస్ఎస్‌సీ రిఫార్మ్ మంచ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోరాటాన్ని తాము ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపేది లేదని, డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళన కొనసాగిస్తామని విద్యార్థులు తేల్చిచెప్పారు.

ఇదిలాఉంటే, గత రెండు వారాలుగా అలుపెరగకుండా పోరాడుతున్న జార్ఖండ్ విద్యార్థులకు దేశవ్యాప్తంగా పలువురు సినీ ప్రముఖుల నుంచి భారీ మద్దతు లభిస్తోంది. ఇటీవల ప్రముఖ నటుడు, గేయ రచయిత పియూష్ మిశ్రా నేరుగా నిరసన ప్రాంతాన్ని సందర్శించి అభ్యర్థులకు సంఘీభావం తెలిపారు. విద్యార్థులు ఎలాంటి హింసకు పాల్పడకుండా, ఒళ్ళు గగుర్పొడిచేలా శాంతియుతంగా నిరసన తెలపడం అభినం దనీయమన్నారు. ఈ సందర్భంగా ఆయన 'గులాల్' సినిమాలోని తన ప్రసిద్ధ పాట 'ఆరంభ్ హై ప్రచండ్'ను ఆలపించి విద్యా ర్థులలో ఉత్సాహం నింపారు. ఆయనతో పాటు బాలీవుడ్ ప్రముఖ నటి సోనాక్షి సిన్హా కూడా విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించా

## మండే టెస్ట్ పాస్ అయిన వరుణ్ తేజ్ కొరియన్ కనకరాజు
### వర్కింగ్ డేలో కూడా సంచలన వసూళ్లు

మెగాహీరో వరుణ్ తేజ్ హీరోగా నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా మొదటి వీకెండ్‌లోనే సుమారు రూ. 37 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి అద్భుతమైన విజయాన్ని అందుకుంది. ఇక వీకెండ్ ముగిసిన తర్వాత వచ్చిన మొదటి వర్కింగ్ డే అయిన సోమవారం కూడా ఈ సినిమా తన జోరును ఏమాత్రం తగ్గించలేదు. కఠినమైన 'మండే టెస్ట్'ను ఈ చిత్రం చాలా విజయవంతంగా పాస్ అయింది. విడుదలైన నాలుగో రోజు అయిన సోమవారం ఒక్కరోజే బుక్‌మైషో మరియు డిస్ట్రిక్ట్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా 70 వేలకు



పైగా టికెట్లు అమ్ముడవ్వడం విశేషం. దీనివల్ల మొదటి వారపు రోజుల్లోనూ సినిమాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోందని స్పష్టమవుతోంది. ఇలాగే కలెక్షన్స్ కొనసాగితే రాబోయే రోజుల్లోనూ థియేటర్లలో ఈ చిత్రం హవా మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఇదిలాఉంటే, ఈ సినిమా ఘన విజయం సాధించిన సందర్భంగా చిత్ర యూనిట్ సక్సెస్ మీట్‌ను ఘనంగా నిర్వహిస్తోంది. ఈ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటించగా, ఎస్.ఎస్. థమన్ సంగీతం అం దించారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు యువి క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి.

# విజయ్ పాలిటిక్స్‌లో సక్సెస్ అవ్వడానికి
## అసలు కారణం అదే విశాల్

తమిళనాడు సీఎం సూపర్‌స్టార్ విజయ్ రాజకీయ ప్రవేశం, ఆయన సాధించిన విజయాలపై ప్రముఖ నటుడు విశాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గతంలో ఎంతో మంది ప్రముఖ నటులు రాజకీయాల్లోకి వచ్చి విజయం సాధించలేకపోయినా, విజయ్ మాత్రం సీఎంగా ఎందుకు సక్సెస్ అయ్యారనే దానిపై విశాల్ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రి అయిన తర్వాత తాను ఆయన్ను కలిశానని, ఆయనలో ఎలాంటి మార్పు రాలేదని, కేవలం ఆయన హోదా మాత్రమే మారిందని విశాల్ తెలిపారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన, సినిమా నటులందరూ రాజకీయాల్లో రాణించలేరని స్పష్టం చేశారు. శివాజీ గణేశన్, కే భాగ్యరాజ్ వంటి లెజెండరీ నటులు కూడా గతంలో పార్టీలు పెట్టి విఫలమయ్యారని, అమితాబ్ బచ్చన్, మిథున్ చక్ర



వర్తి వంటి దిగ్గజాలకు విపరీతమైన ఫాలోయింగ్ ఉన్నప్పటికీ వారు రాజకీయాల్లో అనుకున్నంతగా రాణించలేకపోయారని గుర్తుచేశారు. అయితే విజయ్ విషయానికి వస్తే అది కేవలం నటన వల్ల రాలేదని, ప్రజల్లో తీవ్రమైన మార్పు కోరుకోవడం వల్లే ఆయనకు ఈ విజయం దక్కిందని విశాల్ పేర్కొన్నారు. ప్రజలకు ఒక బలమైన ప్రత్యామ్నాయం కావాలనిపించిందని, విజయ్ మాట్లాడే తీరు, ఆయనతో ఉన్న కనెక్టివిటీ ఫ్యాక్టర్ ప్రజలను ఆయన వైపు ఆకర్షితులుగా చేశాయని తెలిపారు.

ముఖ్యంగా తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచార ముగింపు రోజు విజయ్ చేసిన ప్రసంగం ఆయన రాజకీయ భవితను పూర్తిగా మార్చివేసిందని విశాల్ అభిప్రాయ పడ్డారు. "మీ తల్లిదండ్రులకు, తాతాబామ్మలకు చెప్పండి..

ఒక్కసారి నాకు ఓటు వేయమని కోరండి" అంటూ విజయ్ చేసిన అభ్యర్థన ప్రజలపై తీవ్ర ప్రభావం చూపిం చిందని, మనవరాళ్లు చెప్పిన మాట విని ఓటర్లు ఆయనకు ఓటేశారని ఒక జడ్జి స్వయ ంగా చెప్పిన ఉదాహరణను ఆయన గుర్తుచ్ఛ శారు. ఇక సినిమాల విషయానికి వస్తే, విశాల్ తొలి సారిగా దర్శకత్వం వహించిన తాజా చిత్రం 'మగు

## మెగా క్యాంప్‌లో వరుస విజయాల జోరు
### ఇక ఆ హీరో హిట్ కోసం ఫ్యాన్స్ ఎదురుచూపులు



టాలీవుడ్‌లో మెగా క్యాంప్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మెగా కుటుంబం నుంచి వచ్చిన హీరోలు తమకంటూ ప్రత్యేకమైన మార్కెట్‌ను, భారీ అభిమానగణాన్ని సంపాదించుకున్నారు. అయితే ఇటీవల కాలంలో మెగా హీరోల సినిమాలు వరుసగా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతుండటంతో అభిమానుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. ఒకరి తర్వాత ఒకరు విజయాలు అందుకుంటూ మెగా క్యాంప్‌లో హిట్ల జోరు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'ఓజి', మెగాస్టార్ చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు', మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ 'పెద్ది' చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలను నమోదు చేశారు. ముఖ్యంగా ఈ సినిమాల విజయాలు ఆయా హీరోల అభిమానుల్లో భారీ సెలబ్రేషన్స్‌కు కారణమయ్యాయి. మెగా హీరోల సినిమాలు వరుసగా సక్సెస్ అవుతుండటంతో టాలీవుడ్‌లోనూ ఈ విజయాలపై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఈ జాబితాలో తాజాగా మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కూడా చేరిపోయారు. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కిన 'కొరియన్ కనకరాజు' సినిమాతో వరుణ్ తేజ్ మంచి విజయాన్ని అందుకున్నారు. చాలా కాలంగా సరైన హిట్ కోసం ఎదురు చూస్తున్న వరుణ్‌కు ఈ సినిమా సక్సెస్ ఎంతో కీలకంగా మారింది. విభిన్నమైన కథాంశం, కామెడీ, హారర్ అంశాలతో తెరకెక్కిన ఈ సినిమా ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకోవడంతో బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధిస్తోంది. దీంతో వరుణ్ తేజ్ అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. ముఖ్యంగా వరుస పరాజయాల తర్వాత వచ్చిన ఈ విజయం వరుణ్ కెరీర్‌కు కొత్త ఊపును ఇచ్చిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మెగా క్యాంప్‌లో వరుస విజయాల జోరు కొనసాగుతున్న నేపథ్యంలో ఇప్పుడు అభిమానుల దృష్టి సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్‌పై పడింది. ప్రస్తుతం సాయి ధరమ్ తేజ్ తన కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ 'సంబరాల ఏటి గట్టు' లో నటిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో, భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు ఉన్నాయి. విభిన్నమైన కథ, యాక్షన్, విజువల్స్‌తో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేలా దర్శకుడు ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో మెగా హీరోల విజయాల పరంపరను సాయి ధరమ్ తేజ్ కూడా కొనసాగిస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు.

ఒకే కుటుంబానికి చెందిన హీరోలు వరుసగా విజయాలు అందుకోవడం అభిమానులకు పండగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. పవన్ కళ్యాణ్, చిరంజీవి, రామ్ చరణ్, వరుణ్ తేజ్ విజయాల తర్వాత ఇప్పుడు సాయి ధరమ్ తేజ్ కూడా హిట్ కొడితే మెగా క్యాంప్‌కు మరింత బలమైన విజయ పరంపర ఏర్పడినట్లవుతుంది.

## 25 ఏళ్ల ఎదురుచూపులకు తెర
# రంభ ఊర్వశి మేనకలు దిగొస్తే టీజర్ అదుర్స్

టాలీవుడ్‌లో కామెడీకి తనదైన శైలిని జోడిస్తూ సినిమాలు చేస్తున్న అల్లరి నరేష్ మరో ఆసక్తికరమైన కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన హీరోగా, సురభి హీరోయిన్‌గా నటిస్తున్న తాజా చిత్రం 'రంభ ఊర్వశి మేనక'. హాస్య మూవీస్, అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్లపై రాజేష్ దండా, ప్రసాద్ నిమ్మకాయల నిర్మిస్తున్న ఈ సినిమాకు చంద్ర మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే టైటిల్‌తోనే ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచిన ఈ సినిమా సెప్టెంబర్ 4న థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్స్‌ను జోరుగా ప్రారంభించింది. ఇందులో భాగంగా తాజాగా సినిమా టీజర్‌ను విడుదల చేశారు. టీజర్ చూస్తుంటే పూర్తిస్థాయి కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమాను తెరకెక్కించినట్లు




స్పష్టమవుతోంది. 'రంభ ఊర్వశి మేనక' కథలో ఆసక్తికరమైన ఫాంటసీ ఎలిమెంట్‌ను జోడించినట్లు టీజర్ ద్వారా తెలుస్తోంది. హీరోకు చిన్నతనంలో ఓ ప్రత్యేకమైన పుస్తకం దొరుకుతుంది. అందులో సూచించిన విధంగా ముగ్గు వేసి, రంభ, ఊర్వశి, మేనకలను పూజిస్తే వారు భూలోకానికి వచ్చి కోరుకున్న కోరికలను నెరవేరుస్తారనే విషయం అతడికి తెలుస్తుంది. అప్పటి నుంచి హీరో ఏకంగా పాతికేళ్ల పాటు రంభ, ఊర్వశి, మేనకల కోసం ఎదురుచూస్తూ పూజలు చేస్తుంటాడు. ఎట్టకేలకు అతడి నిరీక్షణ ఫలించి ఆ ముగ్గురు అప్సరసలు భూలోకానికి దిగివస్తారు. ఆ తర్వాత హీరో జీవితంలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి? అతడి కోరికలు నెరవేరాయా? లేక ముగ్గురు అప్సరసల రాకతో అతడి జీవితమే తలకిందులైందా? అనేది సినిమాలో ఆసక్తికరంగా ఉండబోతున్నట్లు టీజర్ తెలియజేస్తుంది.

Printed by Published by Derangula Rani on behalf of Derangula Rani, printed at and published at 45-238/3, Srinivas Nagar, Jagathgirigutta, Qutubullapur editor Derangula Rani.VASISTA PRINTERS18-97, #306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, RANGAREDDY, TELANGANA - 500060 TGTEL/25/A4111